

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 23, నవంబర్, 2025









- విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు
- కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ
- మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట కార్యాచరణ
- వైరాలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణానికి, 33/11 కెవి సబ్ స్టేషన్ల, రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

### అంతర్జాతీయ ప్రమాణాలతో
# యంగ్ ఇండియా గురుకులం నిర్మాణం



2లో

వైరా, నవంబర్ 22, సూర్య న్యూస్ : అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలను నిర్మిస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, టీజీ ఎన్పీడీసీఎల్ ఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసివైరాలో సుమారు 20 ఎకరాల స్థలంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణ పనులకు, వైరా నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో 18 కోట్ల 46 లక్షలతో చేపట్టిన ఏడు 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు, 58 కోట్ల 50 లక్షలతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

# యస్.బి.ఐ.టి. లో ఘనంగా ముగిసిన ఫ్రెషర్స్ డే




ఖమ్మం సూర్య న్యూస్ : పాటలు, నృత్యాలు. సాంస్కృతిక కార్యక్రమాల మధ్య యస్.బి.ఐ.టి. నూతన విద్యార్థులను ఆహ్వానించింది. శనివారం కళాశాల ప్రాంగణంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ సి.యస్.ఈ., ఈ.సి.ఈ., ఈ. ఈ. ఈ. సీనియర్ విద్యార్థులు నిర్వహించిన వేడుకలు సందడిగా సాగాయి. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మనిషి జీవితంలో విద్యార్థి దశ ప్రాముఖ్యమైనదని, ఎదుగుదలను మరియు పతనాన్ని విద్యార్థి జీవితం నిర్ణయిస్తుందని వారు తెలిపారు. కావున విద్యార్థులు క్రమశిక్షణతో ఒక ప్రణాళిక కలిగి ఉండాలని సూచించారు. అటానమస్, న్యాక్ ఏం హెూదాతో కళాశాలకు విచ్చేసిన విద్యార్థులకు తమ కళాశాల అన్ని విధాలా తోడుగా ఉంటుందని, ఆధునిక ల్యాబ్స్, లైబ్రరీ మరియు అనుభవం కలిగిన అద్యాపకులు అందుబాటులో ఉన్నారని, విద్యార్థిగా అడుగు పెట్టిన ప్రతి ఒక్కరికి ప్లేస్మెంట్ వచ్చేలా కృషి చేస్తామని 2వ పేజీలో...



వివరాలు 2 లో..

# రహదారులతోనే అభివృద్ధి

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

### రఘునాథపాలెం మండలం శివాయిగూడెం నుంచి మంచుకొండ వరకు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

రఘునాథపాలెం, నవంబర్ 22, సూర్య న్యూస్ : రహదారులతోనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలం శివాయిగూడెం గ్రామంలో మంచుకొండ నుండి శివాయిగూడెం వరకు రు. 3.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రివర్యులు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం తరపున పుట్టింటి సారే మాదిరి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

# ఖమ్మం డిపో ఎదుట రూ. 2 కోట్ల స్థలానికి ఎసరు



3లో

- అడ్డుకున్న యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు
- సంఘీభావంగా ఇతర యూనియన్ నేతలు
- అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి, ఆ ఇద్దరిని అరెస్ట్ చేయాలి
- ఆర్టీసీ డిపో వద్ద భారీ నిరసన
- భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలంటే ఆర్టీసీ బిడ్డలందరు ముందుకు రావాలి

# అన్నం శ్రీనివాసరావు సేవలు ఎనలేనివి

### వేలాది అనాధ శవాలకు దహన సంస్కారాలు నిర్వహించిన అన్నం పౌండేషన్

### వందలాది అభాగ్యులు, అనాధలను హక్కున చేర్చుకుంటున్న శ్రీనివాసరావు



3లో

# అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులం నిర్మాణం







మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గేమ్ చేంజర్ గా యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం నిలుస్తుందని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీని ధీటుగా ఎదుర్కొనేలా మన విద్యార్థులను తయారు చేసేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలు నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి యంగ్ ఇండియా స్కూల్ కు 20 ఎకరాల ప్రాంగణంలో 200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, సకల సదుపాయాలతో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన ఉండేలా, విద్యా బోధన చేసే స్టాఫ్, ఇతర సిబ్బంది క్వార్టర్స్ సైతం అక్కడే నిర్మిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాలలో ప్రోత్సాహం అందించేలా చర్యలు చేపట్టామని అన్నారు. యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణానికి సంబంధించి 30 కోట్ల నిధులను కలెక్టర్ ఖాతాకు ఇప్పటికే విడుదల చేసామని, పనుల వేగం ఆధారంగా ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించుకొని బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో అనేక ధరలు పెరిగిన డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జిలను పెంచలేదని, పిల్లలు పోషకాహార లోపంతో అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారని, దీనిని గమనించిన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచడం జరిగిందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు మంచి ఆహారం పెట్టాలని లక్ష్యంతో నిష్ణాతులైన వైద్యులచే కామన్ డైట్ మెనూ తయారు చేసి పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. గురుకులాలను జిల్లా ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ చిన్న, చిన్న సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు. ప్రపంచానికి దశ, దిశ నిర్దేశించి స్థాయికి మన విద్యార్థులు ఎదిగేందుకు అవసరమైన ఏర్పాట్లను యంగ్ ఇండియా గురుకులాల్లో కల్పిస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని, మహిళలు కట్టుకునే విధంగా నాణ్యమైన చీరలు అందిస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం ఇందిరా క్రాంతి పథకం క్రింద వడ్డీ లేని రుణాలు అందించామని, గత టిఆర్ఎస్ హాయంలో వడ్డీ లేని రుణాలు పథకం నిర్వీర్యం చేసిందని తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ రుణాలు మహిళలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకొని, ఇప్పటివరకు 27 వేల కోట్ల వడ్డి లేని రుణాలు అందించామని అన్నారు. పెట్రోల్ పంపు, సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీకి అద్దె బస్సుల ఏర్పాటు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు వంటి అనేక వ్యాపార అవకాశాలను మహిళా సంఘాలకు తమ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉంటే కుటుంబ వ్యవస్థ బాగుపడుతుందని తమ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. 53 లక్షల నిరుపేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో 52 వేల 19 కుటుంబాలు ఉచిత విద్యుత్ లబ్ది పొందాయని, ప్రజల తరపున 36 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మహిళలు ఎక్కడికైనా ప్రయాణం చేసేలా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. వైరా లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. వైరా రిజర్వాయర్ కాలువల లైనింగ్ పనులు జరుగుతున్నాయని, ఏ.టి.సి. ను సైతం మంజూరు చేసామని త్వరలోనే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. గిరిజన రైతుల కోసం ఇందిరా గిరి జల వికాసం క్రింద 5 వేల బోర్లను వేయడం జరిగిందని అన్నారు. టీజీ ఎన్పీడీసీఎల్ చైర్మన్ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ శాఖ పరిధిలో గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగినా ఎటువంటి కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని అన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో ఏడు 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు 18 కోట్ల 46 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో కూడా ఎటువంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం భవనం, రోడ్డు అభివృద్ధి పనులు, 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణా లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఇది ఉపయోగ పడుతుందని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులం నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి రాజీ లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణ పనులు పర్యవేక్షించాలని అన్నారు. గురుకులం నిర్మాణ పనులకు అనుసంధానంగా అవసరమైన త్రాగునీటి, విద్యుత్ సరఫరా, ఇతర ఇన్ ఫ్రా పనులు చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ప్రారంభించిందని, 18 సంవత్స రాలు నిండిన ప్రతి మహిళకు చీర అందుతుందని కలెక్టర్ తెలిపారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాల కాలంలో 500 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని అన్నారు. సీతారామ కాలువల నుంచి వైరా ప్రాజెక్టుకు నీరు తరలించేందుకు రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించామని, వైరా ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల మరమ్మత్తు కోసం నిధులు మంజూరు చేశారని, 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం నిర్మిస్తున్నామని అన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి,1456 స్వయం సహాయక సంఘ సభ్యులకు 153 కోట్ల 60 లక్షల బ్యాంకు లింకేజ్ రుణాలు చెక్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి డైరెక్టర్ బొర్రా రాజశేఖర్, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకొబ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, డిసి హెచ్ఎస్ డా. రాజశేఖర్, డిఇఓ చైతన్య జైని, డిఐఇఓ రవిబాబు, వివిధ శాఖల అధికారులు, మహిళలు, ఏపీఎంలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి.లో ఘనంగా ముగిసిన ఫ్రెషర్స్ డే

మొదటి పేజీ తరువాయి




కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి. ధాత్రి తెలిపారు. తల్లిదండ్రులు తమ పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రణాళికలు చేసామని, మొదటి సంవత్సరం నుండే కోడింగ్ మరియు ఆప్టిట్యూడ్ పై శిక్షణను అందిస్తునట్లు వారు తెలిపారు. ఇన్ ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్, ఐ.సి.టి. అకాడమీ, హానివెల్, మాంగోడీబీ, ఐ.బి.యమ్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలతో అవగాహనా ఒప్పందాలతో విద్యార్థులకు శిక్షణను ఇప్పిస్తునట్లు కళాశాల ప్రిన్సిపల్ డా|| జి. రాజ్ కుమార్ తెలిపారు. తమ కళాశాల కేవలం డిగ్రీల కోసం కాకుండా పూర్తి స్థాయి ఇంజనీర్లను అందించటానికి అన్ని విధాలా కృషి చేస్తునట్లు తెలిపారు. ప్లేసెమెంట్స్ లో సైతం హైదరాబాద్ కు దీటుగా నిలిచామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, విభాగాధిపతులు డా॥ఎం అమిత్ బింధాజ్, డా|| చరణ్ సింగ్, డా|| సుప్రియ, డా|| స్ఫూర్తి, డా|| పద్మావతి, డా॥ఎం మురళీ మోహన్, డా|| ప్రభాకర్, టి.పి.ఒ. యన్. సవిత పాల్గొన్నారు.

## కేజీబీవీలో స్కావెంజర్ పోస్ట్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**బోనకల్ సూర్య( మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని కేజీబీవీ లో ఒప్పంద ప్రాతిపదికన స్కావెంజర్ పోస్ట్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మహిళా అభ్యర్థులు మాత్రమే ఈ పోస్ట్ కు అర్హులని, విద్యార్హత ఏడవ తరగతి పాసై ఉండాలని, వయస్సు 18 నుండి 45 సంవత్సరాల లోపు ఉండాలని సూచించారు. మహిళా అభ్యర్థులు తమ దరఖాస్తులను నవంబర్ 24, 2025 న సాయంత్రం ఐదు గంటల లోపు కేజీబీవీ పాఠశాలలో సమర్పించాలన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తు తో పాటు ఏడవ తరగతి పాసైన సర్టిఫికెట్ తో పాటు స్టడీ సర్టిఫికెట్, నివాస ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్, పాస్ ఫోటో, భర్త లేని మహిళా అభ్యర్థులు భర్త యొక్క మరణ ధ్రువీకరణ పత్రం జిరాక్స్ లను పొందుపరచాలన్నారు. బోనకల్ మండలంలోని మహిళలకు మాత్రమే ఈ పోస్ట్ కు అర్హులన్నారు.

## రహదారులతోనే అభివృద్ధి




మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి, చీర అందజేయాలని అన్నారు. పండుగలా గ్రామాల్లో చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో మౌళిక సదుపాయాలు కల్పన ప్రభుత్వం బాధ్యత అని మంత్రి తెలిపారు. ప్రతి ఇల్లు శుభ్రంగా ఉన్నట్లే ప్రతి ఊరు శుభ్రంగా ఉండాలని అన్నారు. ఊరు శుభ్రంగా ఉంటేనే ప్రజారోగ్యం బాగుంటుందని మంత్రి తెలిపారు. చీడ పీడలు లేకుండా, కోతుల బెడద లేకుండా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి అన్నారు. పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మిషన్ భగీరథ ఇ ఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఎలక్ట్రిసిటీ డిఇ రామారావు, మండల తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో ఘనంగా ఫైర్ ఫ్రీ కుకింగ్ (సలాడ్ మేకింగ్) పోటీలు



**ఖమ్మం సూర్య న్యూస్ :** స్థానిక త్రివేణి పాఠశాలలో ఫైర్ ఫ్రీ కుకింగ్ మేకింగ్ (మంట లేకుండా వంట చేయడం) కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు తమ పిల్లల ఆరోగ్యం కోసం వారు ప్రతిరోజు పిల్లలకి ఇస్తున్నటువంటి సలాడ్స్ చల్లని ఆహార పదార్థాలు గురించి వాటిని ఎలా తయారు చేయాలో వివరించడం జరిగింది. దీనిలో భాగంగా వారు రకరకాల సలాడ్స్ తయారు చేయడం జరిగింది. మొలకల సలాడ్ బేబీ సలాడ్ వెజిటబుల్ సలాడ్ కొబ్బరి లడ్డూలు ఖర్జూర లడ్డూలు, కొబ్బరి బర్ఫీ మొక్కజొన్నల సాల్స నిమ్మకాయ అన్నం జ్యూస్ వంటివి ఎంతో రుచికరంగా తయారు చేయడం జరిగింది. ఇంటిలో చేసే ఇలాంటి సలాడ్స్ వల్ల పిల్లలు వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యకరంగా ఉంటారు నిప్పు లేకుండా వంట చేయడం ద్వారా సలాడ్ తయారీలో పోషక విలువలు అలాగే ఉంటాయి మరియు దీనికి సమయం కూడా తక్కువ పడుతుంది. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా %చీజజ% కమాండింగ్ ఆఫీసర్ %ాఖ% భద్ర అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నవీన్ యాదవ్ గారు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ గారు పాల్గొన్నారు.



# ఖమ్మం డిపో ఎదుట రూ. 2 కోట్ల స్థలానికి ఎసరు

**అడ్డుకున్న యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు**

**సంఘీభావంగా ఇతర యూనియన్ నేతలు**

**అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి, ఆ ఇద్దరిని అరెస్ట్ చేయాలి**

**ఆర్టీసీ డిపో వద్ద భారీ నిరసన**

**భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలంటే ఆర్టీసీ బిడ్డలందరు ముందుకు రావాలి**



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :** ఆర్టీసీ కార్మికుల విరాళాలతో కొనుగోలు చేసిన భవనాన్ని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రూ. రెండు కోట్ల రూపాయల విలువ చేసే భూమి ని కాపాడేందుకు ఏపీఎస్ ఆర్టీసీ ఎన్ఎంయు యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు శనివారం ఖమ్మం ఆర్టీసీ డిపో ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆర్టీసీలోని ఇతర సంఘ నేతల సైతం వీరికి సంఘీభావంగా నిరసన పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2002 కార్మికులకు, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉండాలని ఖమ్మం డిపో ఎదుట 350 గజాల భవనాన్ని యూనియన్ పేరిట కొనుగోలు చేశారు. నాటి నుంచి ఓ గదిలో యూనియన్ ఆఫీస్ కొనసాగుతుంది. యూనియన్ లోని ఇద్దరు నాయకులు (విశ్రాంత ఉద్యోగులు) అజయ్ కుమార్ ఎల్ ఆర్ కే రావు సుమారు 210 గజాల స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ విషయంతెలుసుకున్న యూనియన్ నేతలు వారిపై న్యాయపోరాటం చేస్తూనే తాజాగా వారు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తుండగా అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో శనివారం వారు ఆందోళన చేపట్టారు. ఎన్ఎంయు రీజినల్ సెక్రటరీ ఆర్ వి వీరభద్రం, నాయకులు ఆర్ఎస్ రామారావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ పాండురంగారావు, ఎన్ ఎమ్ యు మాజీ రీజనల్ సెక్రటరీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ సెక్రటరీ వీ చక్రధర్ రావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ రీజినల్ ప్రెసిడెంట్ బివి రావు తదితరులు మాట్లాడారు. ఖమ్మం భవన అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ ఆఫీస్ అన్యాక్రాంతం కాకుండా చూడాల న్నారు. కార్మిక యూనియన్ ద్రోహులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక విరాళాలతో నిర్మించుకున్న ఆఫీసును అక్రమార్కుల నుంచి కాపాడాలన్నారు. యూనియన్ ఆఫీస్ ను అక్రమంగా తన బంధువు బుచ్చి రామారావు పేరుతో , కోర్టు వివాదాల ఉండగా తన కూతురు హర్ష చౌదరి పేరుతో రిజిస్టర్ చేయించుకున్న రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి అజయ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ రీజినల్ కార్యదర్శిగా ఉండి అక్రమంగా ఆఫీసును తన భార్య పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఎల్ ఆర్ కె రావు కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్, ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయ కులు,విశ్రాంత ఉద్యోగులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ





**ఖమ్మం :** తిరుమలాయపాలెం మండలానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఊరటగా సీఎంఆర్ఎఫ్ సహాయం అందింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు. మొత్తం 49మంది లబ్ధిదారులకు రూ.19.84 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... "కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ధ్యేయం అన్నారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు సీఎంఆర్ఎఫ్ ప్రజలకు రక్షణ కవచంలా నిలుస్తోందని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి చొరవతో గత ప్రభుత్వం కంటే త్వరగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివ రామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్, కొప్పుల అశోక్, ఉన్నం రాజశేఖర్, జడల నగేష్ గౌడ్, సైపుద్దీన్ , విక్రమ్ రెడ్డి, ముక్కపాటి నాగేశ్వరరావు, సిరిగద్దె ఉపేందర్, చీమ్లా నాయక్, తవడబోయిన కృష్ణ, సురేష్, రంగాపురం వీరన్న గౌడ్, లక్ష్మయ్య, రమేష్, గణేష్, వెంకట్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాలో ముగ్గురు అరెస్ట్... ముగ్గురు పరారీ

**మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. మధు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వంచే నిషేధింపబడిన ఎండు గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను శనివారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు మధిర సీఐ డీ. మధు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకెళ్తే ఈనెల 21 తేదీ శుక్రవారం సాయంత్రం మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి తమ సిబ్బందితో మండలం పరిధి లోని మల్లారం క్రాస్ రోడ్డు వద్ద వాహనములను తనిఖీ లలో భాగంగా సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో వెంగళ కార్తీక్ (22 )తోటపల్లి రాహుల్( 19) తోటపల్లి చరణ్ శేఖర్ అలియాస్ ఠాగూర్ (24) ముగ్గురు వ్యక్తులు టీఎస్ 07 హెచ్ 0914 నెంబర్ గల స్కూటీ పై కలకోట నుండి సిరిపురం వైపు వెళ్తుండగా వారి ఆపి తనిఖీ చేయగా, స్కూటీ డిక్కిలో 1.085 కె. జి ల ఎండు గంజాయిని ఉన్నట్లు గమనించి వారిని అదుపులోకి తీసుకొని పంచుల సమక్షంలో విచారించగా, ముద్దాయిలకు గత కొన్ని సంవత్సరముల నుండి గంజాయి తాగే అలవాటు ఉన్నదని, అట్టి గంజాయిని చింతూరు ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి వద్ద కొనుగోలు చేసుకుని వచ్చి, కలకోట లోని నిర్మానుష్య ప్రాంతమైన రాళ్లవాగు దగ్గర గంజాయి త్రాగేవారని ఈ క్రమంలోనే ఒడిస్సా కి చెందిన ఒక వ్యక్తి వద్ద కేజీ రూ.3,000/- చొప్పున కొనుక్కుని అట్టి గంజాయిని తీసుకొని తమ మిగతా స్నేహితులతో కలిసి త్రాగి, మిగతా గంజాయిని అమ్మగా వచ్చిన డబ్బులను మందు త్రాగడానికి వాడుకుందామనీ, తమ స్కూటీపై కలకోట నుండి సిరిపురం వెళుతున్నామని తెలిపినారు. అట్టి ముగ్గురు ముద్దాయిల వద్ద నుండి ఎండు గంజాయితోపాటు ఒక సెల్ ఫోన్ మరియు ఒక స్కూటీ ని స్వాధీనపరచుకొన్నట్లు ఇట్టి కేసులో మిగతా ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నాట్లు ఆయన తెలిపారు. ఈ తనికీలో కానిస్టేబుళ్లు ఈ తిరుపతరావు జి గోపాల్ పి నాగరాజు శాంత కుమార్ తో పాటు హెూంగార్డు రవి పాల్గొన్నారు

# అన్నం శ్రీనివాసరావు సేవలు ఎనలేనివి





**వేలాది అనాథ శవాలకు దహన సంస్కారాలు నిర్వహించిన అన్నం పౌండేషన్**

**వందలాది అభాగ్యులు, అనాథలను హక్కున చేర్చుకుంటున్న శ్రీనివాసరావు**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :** ఎందరో అనాథలు, అభాగ్యులను చేరదీసి వారికి అనేక రకాలుగా సేవలు అందిస్తున్న సామాజిక సేవకుడు, సంఘసంస్కర్త అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అన్నం శ్రీనివాసరావు సేవలు ఎనలేనివి అని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ పేర్కొన్నారు. శనివారం ఖమ్మంలో జరిగిన యూనియన్ జిల్లా కమిటీ కార్యవర్గ సమావేశంలో అన్నం శ్రీనివాసరావును ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ గజమాలతో శాలువా కప్పి, ప్రశంసా పత్రంతో కూడిన మెమొంటోను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామనారాయణ మాట్లాడుతూ ఖమ్మంలో అన్నం పౌండేషన్ ద్వారా అనేక సేవలందిస్తున్న అన్నం శ్రీనివాసరావు జిల్లాలో చేస్తున్న సేవలను కొనియాడారు. మనుషులు సైతం సంఘటన స్థలానికి వెళ్లేందుకు వీలుకాని ప్రదేశాలకు వెళుతూ అక్కడ పడి ఉన్న శవాలకు దహన సంస్కారాలు నిర్వహించటం అందరి వల్ల కాదన్నారు. సొంత వారిని సైతం దూరం చేసిన కరోనా మహమ్మారికి బలై ప్రాణాలు వదిలిన ఎందరినో వారి సొంత కుటుంబ సభ్యులు పట్టించుకోకుండా వదిలేసిన అనేక సంఘటనలలో అన్నం శ్రీనివాసరావు దగ్గరుండి దహన సంస్కారాలు నిర్వహించటం ఆయన చేసిన సేవలు విలువ కట్టలేనివని అన్నారు. అన్నం శ్రీనివాసరావు చేసిన సేవలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. సన్మాన గ్రహీత అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు 30 వేల అనాథ శవాలకు దహన సంస్కారాలు చేసినట్లు వెల్లడించారు. కరోనా సమయంలో దాదాపు 2000 కరోనా బారిన పడి మృతి చెందిన వారికి దగ్గరుండి దహన సంస్కారాలు చేశానని తెలిపారు. వందలాదిమంది మతిస్థిమితం లేని అనాథలు, అభాగ్యులను చేరదీసి వారికి సరైన వైద్యం అందించి కోలు కున్న తర్వాత కుటుంబ సభ్యులకు అప్పగించడం జరుగుతుందన్నారు. తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలలో తన అవసరం మేరకు పోలీస్ వ్యవస్థ ఇతర సామాజిక సంఘ సేవకులు అందించిన సమాచారం మేరకు అక్కడ వారికి సేవలందించానని వివరించారు. ఖమ్మంలో తన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నం పౌండేషన్ అనాథ ఆశ్రమంలో దాదాపు 200 మంది గుడ్డి, చెవుడు, మూగ, వయోవృద్ధులు ఉన్నారని కొంతమంది మంచానికే పరిమితమైన వారు సైతం ఉన్నారని వారందరికీ నిత్యం బాగోగులు చూసుకుంటూ వారి అవసరాలు తీరుస్తున్నామని చెప్పారు. దీంతోపాటు గత ఎన్నో ఏళు ్లగా రైలు ప్రమాదంలో చనిపోయి చిద్రమైన భాగాలను సైతం ఒక్కొక్కటిగా చేర్చిన అనేక సంఘటనలను గుర్తు చేశారు. మనుషులకే కాకుండా ప్రాణాలు వదిలిన మూగ జీవులకు సైతం తాను అవసరమైన మేరకు సేవలందిస్తున్నానని తెలిపారు. ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయిన అనేక సంఘటనలో పోలీసు డిపార్టుమెంటు, సామాజిక సేవకులు, అక్కడివారు ముందుగా తనకు సమాచారం ఇస్తారని వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి అవసరమైన సేవలందించటం తనకు అలవాటుగా మారిందన్నారు. తన ప్రాణం ఉన్నంత వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని పేర్కొన్నారు6. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైస పాపారావుతో పాటు రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు పాల్గొన్నారు.

# ద్వాక్రా అవకతవకలపై డిప్యూటీ సీఎంకు ఫిర్యాదు



**బోనకల్, సూర్య మేజర్ న్యూస్):** మండలంలోని గోవిందాపురం(ఎ) గ్రామానికి చెందిన మహిళలు తమ గ్రామంలో ద్వాక్రా రుణాలకు సంబంధించి అవకతవకలు జరిగాయని, తమకు న్యాయం చేయాలని శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు అధికారుల పై ఫిర్యాదు చేశారు. బోనకల్ లో డెయిరీ ప్రహరి నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ముగించుకొని మధిర వెళ్తున్న క్రమంలో మండలంలోని రాయన్నపేట వద్ద వేచి ఉన్న మహిళలను చూసి భట్టి విక్రమార్క తన కాన్వాయ్ ను ఆపారు. కిందకు దిగి మహిళలతో మాట్లాడగా వారు తమ గోడును విన్నవించుకున్నారు. తమ గ్రామంలో ద్వాక్రా గ్రూపుల కింద ఇచ్చిన రుణాలను వాస్తవ రుణాలకు మించి కట్టించుకున్నారని, ఇప్పటికే తాము పలుసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికి విచారణ పేరుతో కాలయాపన చేస్తూ దాటవేత దోరణిని అవలంబిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు.

# ఇరుముడి కార్యక్రమం లో కొండపల్లి బ్రదర్స్



**కల్లూరు,నవంబర్22(సూర్య న్యూస్)** :మండల పరిధిలో పేరువంచ, ముగ్గు వెంకటాపురం గ్రామాల్లో శనివారం ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు.అయ్యప్ప స్వాములు అభయ ఆంజనేయ స్వామి, స్థానిక రామాలయం గుడి లో 40 మంది అయ్యప్ప స్వాములు దీక్ష ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ ఇరుముడి కార్యక్రమం లో పేరువంచ మాజీ ఎంపీటీసీ కొండపల్లి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కొండపల్లి రాధాకృష్ణ పేరువంచ,ముగ్గు వెంకటాపురం గ్రామాలలో స్వాములకు, భక్తులకు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమం ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

# సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన కల్లూరు సబ్ డివిజన్ ఏసిపి



**ఖమ్మం ,సూర్య బ్యూరో :** కల్లూరు సబ్ డివిజన్ ఏసిపిగా వసుంధర యాదవ్ శనివారం సత్తుపల్లిలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# బస్ రాకపోకలు సమయపాలన పాటించాలి

**వీఎం బంజర్ బస్ స్టాండ్ తనిఖీ**

**బస్ స్టాండ్ ని పరిశీలించిన డిపో మేనేజర్ సునీత**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత వీఎం బంజర్ బస్ స్టాండ్ ని శనివారం పరిశీలించారు. సమయానికి బస్ లు బస్ స్టాండ్ కి చేరుకుంటున్నాయా లేదా ప్రయాణికులకు బస్ ల రాకపోకలతో అసౌకర్యాలు ఏమైనా కలుగుతున్నాయా అని ఆరాతీశారు. ఒకే మార్గంలో బస్ లు వరుసగా ఒకదాని వెనకాల ఒకటి బస్ స్టాండు లోకి వస్తున్నాయా అని పరిలించారు. టైమింగ్స్ చాట్ పరిశీలించి సమయానికి బస్ లు చేరుతున్నాయా లేదాని పరిశీంచి కంట్రోలర్ ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. బస్ స్టాండ్ ఏంట్రన్స్ మార్గాన్ని సరిచేసి నీరు నిలవకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా ఆర్టీసీ అన్ని రకాల చర్యలు చేపడుతుందని తెలిపారు. బస్ స్టాండ్ ఆవరణాన్ని పరిశీలించి వేచి ఉండే ప్రయాణికులకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేస్తుందని ఆమె వివరంచారు.

# పలువురిని పరామర్శించిన డాక్టర్ మట్టా



**కల్లూరు నవంబర్ 22( సూర్య న్యూస్) :** మండల పరిధి పేరువంచ గ్రామంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శనివారం పలువురిని పరామర్శించారు. అందులో భాగంగా పేరువంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీసర సత్యనారాయణ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి గృహాన్ని సందర్శించి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పేరువంచ అంబేద్కర్ నగర్ కు చెందిన కోనూరు పుల్లయ్య ,ఉబ్బన సందీప్ కుమారుడు తేజస్విన్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి కుటుంబాలను సందర్శించి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా మహాసభ అధ్యక్షులు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, పేరువంచ గ్రామ కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి, కీసర మధుసూదన్ రెడ్డి, మద్దిబోయిన గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచ్ రిజర్వేషన్‌ల కసరత్తు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలంలోని 33 పంచాయతీలకు సర్పంచ్ రిజర్వేషన్ ప్రక్రియను ఎన్నికల అధికారులు పూర్తి చేశారు. శనివారం ఎంపిడిఓ, డిఎల్పిఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో రాజకీయ పక్షాల సమక్షంలో లాటరీ పద్దతిలో రిజర్వేషన్ లను ఖరారు చేశారు. రిజర్వేషన్ ల వివరాలను పై అధికారుల పరిశీలనకు సమర్పించారు. కలెక్టర్ ఆదేశాలమేరకు పూర్తి నివేదికను ప్రకటించడం జరుగుతుందని మండల ఎన్నికల అధికారి అన్నపూర్ణ తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





**ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ**

**బోనకల్ లో ఇందిర మహిళా డెయిరీ ప్రహారీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ, శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం**

**బోనకల్, నవంబర్ - 22 :** మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసిబోనకల్ లో కోటి 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఇందిర మహిళా డెయిరీ ప్రహారీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రత్యేకంగా ఇందిరా మహిళా డెయిరీని ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ప్రతి ఒక్కరికి చీర తప్పకుండా ఇంటికి అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిఆర్డిఓ సన్యాసయ్య, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఇక ఉద్యమాలే...







**టియూడబ్ల్యూజె(ఐజెయూ) జిల్లా కార్యవర్గ సమావేశంలో**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ**

**విద్య, హెల్త్, వెల్ఫేర్, దాడు ల నివారణా కమిటీలు ఎన్నిక**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :** దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాబోయే కాలంలో ఉద్యమాలు విస్తృతం చేయనున్నట్లు టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ పేర్కొన్నారు. ఐజెయూ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలోని డపిఆర్‌సి భవన్‌లో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాం నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఆలోచించడం లేదన్నారు. అందుకే ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తున్నట్లు తెలిపారు. మండలాల్లోనూ, నియోజకవర్గాల్లోనూ, జిల్లా కేంద్రంలోనూ ఏక కాలంలో ఆందోళనలు జరిపి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఖమ్మం నగరంలోని జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్లస్థలాన్ని వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని మండలం, డివిజన్ కేంద్రాల్లోనూ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలతో పాటు హెల్త్‌కార్డులు అందచేయాలన్నారు. పోరాట బాట పడితేనే ప్రభుత్వంలో కదలిక వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా యూనియన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మైసా పాపారావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఇంకా ఈ సమావేశంలో యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు నలజాల వెంకట్రావ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, స్తంభాద్రి హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎడ్యుకేషన్, హెల్త్, సెమినార్ నిర్వహణ, సంక్షేమం, దాడుల నివారణా కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సాప్పినేని మురారి, ఎల్‌క్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షులు భూపాల్, కార్యదర్శి మహేందర్, నగర అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాసరావు, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం, యూనియన్ నగర కార్యదర్శి జనర్దనాచారి, కోశాధికారి ఏలూరి వేణు, సీనియర్ జర్నలిస్టులు తాళ్లూరి మురళీకృష్ణ, మ్హెహిద్దీన్, వేగినాటి మాధవరావు, పి.సత్యనారాయణ, శీలం శ్రీనివాస్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

**దాడుల నివారణ కమిటీ :** టి.మురళీకృష్ణ కన్వీనర్‌గా, పి.నాగేశ్వరరావు, యోగి, శ్రీనివాస్, సురేష్, బాలరాజు, పప్పుల శ్రీను, శీలం శ్రీను సభ్యులుగా దాడుల నివారణ కమిటీ ఎన్నికైంది.

**హెల్త్ కమిటీ :** వై.మాధవరావు కన్వీనర్‌గా, కె.సైదులు, సిహెచ్ శ్రీనివాస్, ఎన్.ఉపేందర్, గోపాల్, బాబూరావు,

అరుణ్, నాగరాజు సభ్యులుగా హెల్త్ కమిటీ ఎన్నికైంది.

**సెమినార్ నిర్వహణా కమిటీ :** ఎం.వేణుగోపాల్ కన్వీనర్‌గా ఎం.భూపాల్, ఏ.వెంకటేశ్వరరావు, మహేందర్, ఎస్‌కె మోహిద్దీన్, ఏలూరి వేణుగోపాల్, సత్యనారాయణ సభ్యులుగా సెమినార్ నిర్వహణా కమిటీ ఎన్నికైంది.

**వెల్ఫేర్ కమిటీ :** సామినేని మురారీ కన్వీనర్‌గా ఎన్.వెంకట్రావ్, నామా పురుషోత్తం, ఎన్.జనార్ధనాచారి, ఎం.పాపారావు సభ్యులుగా వెల్ఫేర్ కమిటీ ఎన్నికైంది.

# 300 వార్డులకు రిజర్వేషన్ల ఖరారు

**లాటరీ పద్ధతిలో అఖిలపక్షం నాయకుల సమక్షంలో ఎంపిక**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండలం లోని 32 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 300 వార్డుల ను రిజర్వేషన్లను శనివారం అధికారులు ఖరారు చేశారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో అఖిలపక్షం నాయకుల సమక్షంలో వార్డుల రిజర్వేషన్ లను లాటరీ పద్ధతిలో ఖరారు చేశారు. ఎంపీడీఓ.యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ ల పర్యవేక్షణలో మొత్తం 300 వార్డులకు గాను 36 ఎస్టీ, 64 ఎస్సీ, 54 బీసీ, 148 జనరల్ అభ్యర్ధులకు ఖరారు చేశారు.వీటిలో 126 వార్డులను మహిళలకు రిజర్వ్ చేశారు. మండలం లోని 12 గ్రామ పంచాయతీలలో 7 వార్డులలో ట్రై ద్వారా ఎంపిక చేశారు.సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ చేపట్టారు.ఎస్సీ,ఎస్టీ లకు గతంలో కేటాయించిన స్థానాలు యధాతదాంగా ఉన్నాయి.బీసీల కు కేటాయించిన చోట మాత్రమే ఆ రిజర్వుడ్ చేశారు.కోవాయిగూడెం కోనాయిగూడెం గ్రామంలో బీసీలకు ఒక్క వార్డు కూడా కేటాయించలేదు. రిజర్వేషన్లను అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఉన్నం బ్రహ్మయ్య,పసుమర్తి శ్రీనివాస్,వంగవీటి నాగేశ్వరరావు,మామిడి వెంకన్న,బొడ్డు బొందయ్య, కడియాల నరేష్,పాగర్తి సుధాకర్,కోటి సైదారెడ్డి,కె.వి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ కొత్త సారథులకు మంత్రి పొంగులేటి అభినందన...!









**ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డీసీసీ (జిల్లా కాంగ్రెస్ కమిటీ) అధ్యక్షుల నియామకంపై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కొత్త అధ్యక్షులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు శనివారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా తోట దేవి ప్రసన్నను, ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా నూతి సత్యనారాయణను ఏఐసీసీ ప్రకటించింది. అలాగే ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షుడిగా దీపక్ చౌదరి నియమితులయ్యారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ఈ కొత్త నాయకత్వం కీలక పాత్ర పోషించాలని మంత్రి పొంగులేటి సూచించారు. పార్టీ కార్యకర్తలను సమన్వయ పరచుకుని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత వేగంగా తీసుకు వెళ్లడంపై దృష్టి సారించాలన్నారు.

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మట్టా





**కల్లూరు నవంబర్ 22 (సూర్య న్యూస్) :** మండల పరిధి పేరువంచ గ్రామంలో శనివారం జరిగిన అయ్యప్ప స్వామి భక్తుల ఇరుముడి కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమం పాల్గొని ,అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదాలు బహూకరించారు. శబరి ప్రయాణం ఎలాంటి ఆటంకాలు లేకుండా జాగ్రత్తగా వెళ్లి రావాలని భక్తులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, పేరువంచ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు

**మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం....**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపే ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని చింతకాని మండల అధ్యక్షులు కొండ గోపి అన్నారు. జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు పిలుపు మేరకు చింతకాని మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు గుగులోతు నాగేశ్వరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో పార్టీ బలోపేతానికి బూతు స్థాయి కమిటీలు ఏర్పాటు చేసుకొని ప్రజా సమస్యల పైన పోరాటం చేసే దిశగా మార్గదర్శకం చేసుకొని, రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో అన్ని స్థానాలలో పోటీ చేయాలని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనగాని రామారావు, కోరిపెల్లి శ్రీను, ప్రధాన కార్యదర్శులు గోదా మంగయ్య, ఇమ్మడి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, చింతలా కృష్ణా,ఓబీసీ నాయకులు చింతలా తాతరావు, బూత్ అధ్యక్షులు అంజనా సిధార్థ, కుందాం అనంతరెడ్డి, గోపి నాధ్ పాల్గొన్నారు.

# టి యు డబ్ల్యు జే (ఐ జే యు) జిల్లా కమిటీ సహాయ కార్యదర్శిగా ధర్నాసి బాలరాజు



**కల్లూరు నవంబర్22(సూర్య న్యూస్)** ఖమ్మంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో శనివారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో కల్లూరు మండలం ఆంధ్రప్రభ సీనియర్ రిపోర్టర్ ధర్నాస్ బాలరాజును ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా, జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీ జిల్లా సభ్యునిగా నియమించారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి, కే రామనారాయణ, జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు లు పూల మొక్కలతో బాలరాజును అభినందించారు.

# మత్స్యకారుల ఆర్థిక పరిపుష్టికి ప్రభుత్వం అండగా ఉంటుంది : డిప్యూటీ సీఎం

**నిర్దేశిత లక్ష్యం ప్రకారం చేప పిల్లలు విడుదల పూర్తి చేయాలి**

**మధిర నియోజకవర్గ పరిధిలోని నీటి వనరులలో 77 లక్షల చేప పిల్లల విడుదల**

**మధిర పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** నిర్దేశిత లక్ష్యం ప్రకారం నీటి వనరులలో చేప పిల్లలను విడుదల చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ఆయన మధిర పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ మధిర నియోజకవర్గ పరిధిలో ఉన్న నీటి వనరులలో 77 లక్షల చేప పిల్లలు విడుదలచేయనున్నట్లు తెలిపారు.ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. చేప పిల్లల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసి మత్స్యకారులకు లబ్ధి చేకూర్చాలని అన్నారు. మత్స్యకారుల ఆర్థిక పరిపుష్టికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# రానున్న ఎన్నికల దృష్ట్యా ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన చర్యలు

**కొక్కిరేణి గ్రామస్తులతో తిరుమలయాపాలెం ఎస్ఐ జగదీష్**





తిరుమలాయపాలెం : రానున్న ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తు చర్యలు చేపడుతున్నామని తిరుమలాయపాలెం ఎస్సై జగదీష్ అన్నారు.శనివారం తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణి గ్రామాన్ని పోలీసులు సందర్శించారు. ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం వున్న నేపథ్యంలో గ్రామాల్లో పర్యటించి ఇరువర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చి, ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పెంచి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. గెలుపే ధ్యేయంగా ఇరువర్గాలు ఎన్నికల సమయంలో గొడవలు, ఘర్షణల ఆధారంగా సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఆయా గ్రామాలపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో ప్రశాంత వాతావరణము భంగం చేయకుండా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ అధ్యక్షులు.. ఖరారు..!







**ఖమ్మం జిల్లాకు నూతి సత్యనారాయణ గౌడ్**

**భద్రాద్రి జిల్లాకు తోట దేవి ప్రసన్న**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :** ఖమ్మం సిటీ అధ్యక్షుడిగా నాగండ్ల దీపక్ చౌదరి ఖమ్మం – జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను ఖరారు చేస్తూ కాంగ్రెస్ అధిష్టానం శనివారం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా వైరాకు చెందిన నూతి సత్యనారాయణ గౌడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు తోట దేవి ప్రసన్న, ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నాగండ్ల దీపక్ చౌదరి నియమించబడ్డారు. నూతి సత్యనారాయణ గౌడ్ పార్టీలో సీనియర్గా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముఖ్య అనుచరుడిగా ఉన్నారు. కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలుగా నియమించబడిన తోట దేవి ప్రసన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరురాలిగా ఉన్నారు. ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించబడిన నాగండ్ల దీపక్ చౌదరి సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా, సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్గా, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అనుచరుడిగా ఉన్నారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రుల అనుచరులకు మూడు పదవులు దక్కడం విశేషం.

## ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య



చింతకాని సూర్య మేజర్ న్యూస్ : చింతకాని మండల పరిధిలో సీతంపేట కు చెందిన పిడియాల మాధవి (30). శనివారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడింది బంధువులు 108 అంబులెన్స్ కి ఫోన్ నాగులవంచ వరకు ఆటో లోతీసుకొని వచ్చారు సిబ్బంది పరీక్షించి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మాధవి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.మృతురాలికి నలుగురు పిల్లలు ఉన్నారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## సామినేని హంతకులను వెంటనే అరెస్టు చేయాలి....

**ఈ నెల 25 న కలెక్టరేట్ వద్ద నిరసన...**

**సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్**



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం రూరల్ చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో అక్టోబర్ 31 వ తేదీన హత్యకు గురైన సీపీఎం రాష్ట్ర నాయకులు సామినేని రామారావును హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పోలీసులను డిమాండ్ చేశారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో సీపీఎం ఖమ్మం రూరల్ మండల విస్తృతస్థాయి సమావేశం తోట పెద్ద వెంకటరెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ...సామినేని రామారావు హత్య జరిగి 23 రోజులవుతున్న నిందితులను అరెస్టు చేయకపోవడం హేయమైన చర్య అన్నారు.హత్య కేసులో ఎటువంటి పురోగతి లేకుండా వ్యవహరిస్తూ ఎక్కడి వేసిన గొంగళి అక్కడే మాదిరిగా పోలీసులు కేసును నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.రామారావు హత్య కేసులో కాంగ్రెస్ నాయకులను తప్పించేందుకు కాలయాపన చేస్తున్నారన్నారు.రామారావు సతీమణి స్వరాజ్యం ఫిర్యాదు చేసిన నిందితులపై ఎటువంటి విచారణ జరగకపోవడం భాదకరమన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేసి హత్య కేసులో నిందితులను వెంటనే రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు.సామినేని రామారావు హత్యను నిరసిస్తూ ఈ నెల 25న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని మండల ప్రజలను కోరారు.హత్యలతో కమ్యూనిస్టులను అడ్డుకోవాలని చూస్తే అంతే వేగంతో ముందుకు వస్తామని హెచ్చరించారు.కమ్యూనిస్టు నాయకులను హత్య చేసి తమ పబ్బం గడుపుకునేందుకు అధికార పార్టీ నాయకులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.సామినేని రామారావు హత్యను నిరసిస్తూ లౌకిక శక్తులు,ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నెకంటి సంగయ్య,నందిగామ కృష్ణ, వడ్లమూడి నాగేశ్వరరావు,నాయకులు యామిని ఉపేందర్, నాగేశ్వరరావు,రామయ్య, కరుణాకర్,అర్వపల్లి శ్రీను, వైకుంఠం, వై.ప్రసాదరావు, పొన్నం వెంకటరమణ,నరేష్,గురవయ్య,చావా నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, నారాయణరావు,లాల్ బాబు,మురళి, కృష్ణారెడ్డి, నాగయ్య, భాస్కర్, ఆంటోనీ, శ్రీనివాసరావు, వర కుమార్ పల్లె శ్రీనివాసరావు,రాంబాబు,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల ను మర్యాద పూర్వకంగా కలసిన చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గం



ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ : చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ళ ప్రవీణ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి సోమ నరసింహారావు (జీ వై నరేష్), ఉపాధ్యక్షులు బత్తిని నరసింహారావు బి యన్ సహాయ కార్యదర్శి బాదే రమేష్ (రవి), కోశాధ్యక్షులు తల్లాడ రమేష్ , సెంట్రల్ ఈసీ సభ్యులు మాటేటి కిరణ్ కుమార్ , రాయపూడి రవికుమార్ వంగవీటి హరీష్, పొట్ల రామనాథం, అన్ని శాఖల అధ్యక్ష కార్యదర్శులు మరియు జనరల్ కార్యవర్గ సభ్యులు మర్యాదగాపూర్వకంగా కలిసి షాలువతో సత్కరించడం జరిగినది..

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి..... డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





**ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ**

**బోనకల్ లో ఇందిర మహిళా డెయిరీ ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ, శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం**

బోనకల్, నవంబర్ – 22 : మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసిబోనకల్ లో కోటి 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఇందిర మహిళా డెయిరీ ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రత్యేకంగా ఇందిరా మహిళా డెయిరీని ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ప్రతి ఒక్కరికి చీర తప్పకుండా ఇంటికి అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిఆర్డిఓ సన్యాసయ్య, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బూటకపు ఎన్ కౌంటర్లన్ని ప్రభుత్వ హత్యలే





**ప్రజాస్వామ్యపు గొంతు నులిమేస్తున్నారు.**

**సిపిఐ జిల్లా స్థాయి సమావేశంలో కూనంనేని**

**చరిత్రలో నిలిచిపోయేలా శతాబ్ది ఉత్సవ ముగింపు సభ**

ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ : బూటకపు ఎన్ కౌంటర్లన్ని ప్రభుత్వ హత్యలేనని వీటిపై న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. శాంతిచర్చలు జరిపే అవకాశం ఉన్న కేంద్ర ప్రభుత్వం అందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదని నిరాయుధులుగా దొరికిన మావోయిస్టులను పట్టుకొచ్చి కాల్చి చంపుతున్నారని ఆయన ఆరోపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కౌన్సిల్ ప్రజా సంఘాల సంయుక్త సమావేశం శనివారం – స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో జరిగింది. కొండపర్తి గోవిందరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని – మాట్లాడుతూ కార్పొరేట్లకు ప్రకృతి సంపదను కట్టబెట్టే ప్రయత్నంలో భాగంగానే మావోయిస్టు పార్టీ నిర్మూలన శపథం చేశారని –ఆయన తెలిపారు. రాజ్యం పరిధిలో విచారణ జరిపే హక్కు ఉన్న జరపడం లేదని పట్టుకొచ్చి కాల్చి చంపుతున్నారని ఆయన తెలిపారు. మావోయిస్టులు ప్రజల కోసం పని చేస్తున్నారని ఈ దేశంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆయన –తెలిపారు. మావోయిస్టు ఉద్యమాన్ని నిర్మూలించాలంటే మావోయిస్టులు ఏ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారో ఆ – సమస్యలను పరిష్కరించాలి తప్ప మావోయిస్టు పార్టీ నాయకులను కాల్చి చంపడం కాదని ఆయన తెలిపారు. దండకారుణ్యంతో పాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ఉన్న ప్రకృతి సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు మోదీ సర్కార్ యధాశక్తి ప్రయత్నిస్తుందని ఆయన తెలిపారు. మతం పేరుతో ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్న బిజెపి అదే సందర్భంలో సంపన్నులకు ఈ –దేశాన్ని తాకట్టుపెడుతుందన్నారు. కేవలం మతం పేరుతో ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం మరో పక్క ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రజలను సమీకరించి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు. చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దేశం మోదీ పాలనలో తిరోగమనం వైపు పయనిస్తుందన్నారు.

**చరిత్రలో నిలిచిపోయేలా సభ :**

చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభను ఖమ్మంలో నిర్వహించనున్నట్లు సాంబశివరావు తెలిపారు. – డిసెంబర్ 26 నాటికి భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావించి 100 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా 40 దేశాల నుంచి ప్రతినిధులు సౌహార్ద సందేశాలు ఇచ్చేందుకు వస్తున్నార న్నారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను సామ్రాజ్యవాద, భూస్వామ్య పెత్తందారి వర్గాలపై పోరాటం, సాధించిన హక్కులు, విజయాలను నేటి తరానికి తెలియజేప్పేందుకే రాష్ట్ర వ్యాప్తంగా జాతాలను నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహాసభల ఉద్యమ సందేశాన్ని ఇంటింటికి అందజేయడం జరుగుతుందన్నారు. ఖమ్మంలో జరిగే ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష లాది మందిని సమీకరించనున్నామని ఆయన తెలిపారు. చారిత్రిక సభ తర్వాత కమ్యూనిస్టు పార్టీ పురోగమనం తథ్యమని కూనంనేని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ – సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 23 నవంబర్ 2025



### మహిళా సంఘాలు ఆర్థిక అభివృద్ధి
## చెందటమే ప్రభుత్వ లక్ష్యం



- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ
- ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించిన, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

12లో




### డంపింగ్ యార్డు ఉన్నా..
## ఉపయోగం సున్నా..

- రోడ్ల ప్రక్కనే పడేస్తున్న మున్సిపల్ సిబ్బంది
- రోగాల బారిన పడుతున్న జనం
- ప్రత్యామ్నాయ మార్గాలను ప్రయత్నించని కమీషనర్లు

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

సుమారు పది సంవత్సరాల క్రితమే మణుగూరు మున్సిపాలిటీ చెత్తను వేసేందుకు అన్నారం గ్రామ సమీపంలోని గోదావరి నదికి దగ్గరలో సుమారు రూ,40 లక్షల భారీ వ్యయంతో డంపుయార్డును నిర్మించారు. ఒక ఎకరం పైగా స్థలంలో రెండు షెడ్లను కూడా నిర్మించారు.డంపుయార్డు వున్నా కూడా పట్టణంలోని చెత్త మాత్రం డంపుయార్డులో వేయకుండా ప్రధాన రహదారి ప్రక్కనే పడేస్తున్నారు.నలభై లక్షలు వెచ్చించి డంపుయార్డును నిర్మించిన మున్సిపల్ కమీషనర్లు మాత్రం వాహనాలు వెళ్లేందుకు మాత్రం రహదారిపై మాత్రం దృష్టి పెట్టలేదు. మిగతా 8లో




### పేదల ప్రజల గుండెచప్పుడు
# సిపిఐ
## భారత గడ్డపై సిపిఐకు 100ఏళ్ళు



- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)**

పేదల ప్రజల గుండె చప్పుడు సిపిఐ అని, భారత గడ్డపై సిపిఐ 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న చరిత్ర ఒక సిపిఐ పార్టీకే సాధ్యమైన విషయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. భారత కమ్యూనిస్టు శతజయంతి ఉత్సవాలలో భాగంగా ఈనెల 15 నుండి 25 వరకు తలపెట్టిన ప్రచారంలో భాగంగా శనివారం బూర్గంపాడు మండలంలోని మోరంపల్లి బంజర్ చేరుకున్న బస్సు ప్రచార జాతకు సిపిఐ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోరంపల్లి బంజర్లో పార్టీ జెండాను సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం బస్సు ప్రచార జాతతో పాటు నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీగా సారపాక సెంటరకు చేరుకున్నారు. సారపాక సెంటర్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్వ వెంకటేశ్వరరావు అధ్యక్షతన బస్సు ప్రచార జాతలో భాగంగా సభ నిర్వహించారు. మిగతా 8లో

### రామరాజ్యం పేరుతో
# బిజేపి రాక్షస పాలన

- మతం పేరుతో ప్రజల మధ్య విభజన రేఖ
- పోలవరంతో భద్రాద్రి ఉనికికే ప్రమాదం
- ఆ ఆరు పంచాయితీలను తెలంగాణలో కలపాలని
- ఆపరేషన్ కగార్ ఓ పచ్చి బూటకం
- ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ చేయాలి
- శతవసంత ముగింపు సభను జయప్రథం చేద్దాం
- చాడా, తక్కెళ్లపల్లి, బాలనర్సింహా, కలివేన, నెల్లికంటి, సాబీర్ పాషా
- భద్రాచలంలో ముగిసిన ప్రచారజాత...




**భద్రాచలంఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-**

రామరాజ్యం పేరుతో బిజేపి దేశంలో రాక్షపాలన సాగిస్తూ మతం పేరుతో ప్రజల మధ్య విభజన రేఖను గీసి కాశాయం పార్టీ పైచాచికి అనందాన్ని పొందుతోందని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ శతవసంత ఉత్సవాలను పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా జోడోఘాట్లో కోమరం భీమ్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం ప్రారంభమైన ప్రచార జాత 12 మిగతా 8లో



### అభివృద్ధికి నోచుకోని
## జూలూరుపాడు ఉప మార్కెట్

- మార్కెట్ ను సందర్శించిన బంజారా సంఘాల జేఏసీ భద్రాద్రి జిల్లా చైర్మన్ డా:శంకర్ నాయక్
- వసతులు లేక ఇబ్బంది పడుతున్న హమాలీ కార్మికులు
- కరెంట్,త్రాగు నీటి వసతి కల్పించాలని మార్కెట్ సెక్రటరీ వినతి
- మార్కెట్ అభివృద్ధిపై రాష్ట్ర మంత్రులను కలుస్తామన్న శంకర్ నాయక్

10లో

సూర్య

## ఇంటి పట్టాల పంపిణీ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి

- జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**

ఇంటి పట్టాల కోసం జీ.ఓ.నెం 76 ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ శని వారం ఒక ప్రకటనలో డిమాం డ్ చేశారు. కొత్తగూడెం పట్టణంలో ఎన్నో ఏళ్ళుగా నివాసముంటున్న వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం జీ.ఓ.76 ప్రవేశ పెట్టగా సుమారు 2 వేల మందికి పైగా దర ఖాస్తులు చేసుకున్నారని దరఖా స్తుతో పాటు డబ్బులు కూడా కట్టారని ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే పట్టాల పంపిణీ ప్రక్రియను నిలిపివేశారని ఎన్నికలు జరిగి 2 సంవత్సరాలు దాటినా నేటికీ పట్టాల పంపిణీ ప్రక్రియ ప్రారంభిం చకపోవడంతో ఇల్లులు కొనుగోళ్లు, అమ్మకాలు జరగక ప్రజలు ఆర్థి కంగా నానా ఇబ్బందులు పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్ర భుత్వం వెంటనే స్పందించి ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని లేనియె డల భవిష్యత్తులో పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతా మని హెచ్చరించారు.

# పేదల ప్రజల గుండెచప్పుడు సిపిఐ

(మొదటిపేజీ తరువాయి)

ఈసందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ కే సాబీర్ పాషాలు మాట్లాడుతూ భారతదేశ ప్రజలకు స్వతంత్రం కోసం అనంతరం తెలంగాణ సాయుధ పోరాట వెట్టి చాకిరి విముక్తి కోసం జానిసత్వం నుండి భూస్వాములు రజాకర్ల నుండి ప్రజలను విముక్తి కల్పించి, పేద ప్రజలకు లక్షలాది ఎకరాల భూములను పంచిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని నిరంతరం ప్రజా పోరాటాల్లో నిమగ్నమైన భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ప్రచార జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఖమ్మంలో డిసెంబర్ 26న 5లక్షల మందితో ముగింపు ఉత్సవాలలో పార్టీ శ్రేణులు శ్రేయోభి లాషులు అభిమానులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వా వెంకటేశ్వరరావు( లడ్డా) మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మారుతున్న రాజకీయాల నేపథ్యంలో ఐదేళ్లు అధికా రంలో లేకుంటే కానరకుండా పోయే పార్టీలు ప్రజల అధికారంలో ఉన్నప్పుడు కనీసం ప్రజలు అవసరాలను కూడా తీర్చలేని పార్టీల కన్నా ఈ రోజు వంట గ్యాస్ ధర పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన నిత్య వసరల ధరలు పెరిగిన ఎల్లప్పుడు కార్మిక వర్గానికి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసేది ఒక కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. అధికారం ఉన్న లేకున్నా ఈ దేశంలో ప్రజా సమస్యలపై కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజాక్షే త్రంలో ఈ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత



కమ్యూనిస్టు పార్టీని అన్నారు. అనంతరం బైక్ ర్యాలీగా భద్రాచలం చేరు కున్నారు. ఈ కార్యక్రమంలో నెల్లికంటి సత్యం, మహబూబాబాద్ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయసామిరెడ్డి, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరపాక అనిల్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాశిరెడ్డి మణికం ఠరెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీ నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యా విశ్వనాథం, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు పేరాల శ్రీనివాస రావు, కమటం వెంకటేశ్వరరావు, వి మల్లికార్జున్, సిపిఐ మండల కార్యదర్శి సమ్మం నాగేశ్వరరావు, అశ్వాపురం సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, నాయకులు అలవాల సీతారామిరెడ్డి, బర్ల వెంకటే శ్వర్లు, సిద్ధారపు సుబ్బారెడ్డి, ఎండి సాజిద్, పాండవుల బిక్షం, తోకల శ్రీను, మల్సూర్, సారెడ్డి గోవింద్, రాంబాబు, పేరం వెంకటేశ్వరరెడ్డి, వంకాయలపాటి నాగేశ్వరరావు, సోడే చంద్రయ్య పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డు ఉన్నా.. ఉపయోగం సున్నా

(మొదటిపేజీ తరువాయి)

మరి అలాంటప్పుడు డంపుయార్డు ఎవరికోసం నిర్మించారని.. కాంట్రాక్టర్ల కోసమా లేక కమీషన్ల కోసమా అని ప్రజలు ప్రశ్నిస్తు న్నారు.అసలే సింగరేణి, బిటిపిఎస్ పరిశ్రమల లారీలు...ఇసుక లారీల వల్ల వచ్చే దుమ్ముతో నానా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు మున్సిపాలిటీ అధికారులు వాయు కాలుష్యం సమస్యను తెచ్చిపె ట్టారు.డంపుయార్డుకు తరలించా ల్సిన చెత్త అంతా ప్రధాన రహదారి ప్రక్కనే వేయడం వల్ల దుర్వాసనతో పాటు చెత్తను కాల్చివేయడంతో వచ్చే ప్లాస్టిక్ పొగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**-ప్రత్యామ్నాయ మార్గాలు ప్రయత్నిం చని కమీషనర్లు**

డంపుయార్డును నిర్మించిన మున్సి పాలిటీ అధికారులు చెత్తను చేరవేసే వాహనాలకు రహదారిని నిర్మించడంలో అధికారులు విఫల మయ్యారని చెప్పవచ్చు.తక్కువ బడ్జెట్ తో రహదారి పూర్తయ్యే అవ



కాశాలు ఉన్నప్పుడు రహదారి నిర్మించని అధికారుల నిర్లక్ష్యం వల్ల పట్టణ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. సింగరేణి ప్రాంతం కావడంతో వారి సహకారంతో ఇన్ని ఏళ్ళు కనీసం వాహనాలు వెళ్లే మార్గాన్ని నిర్మించేందుకు కూడా ప్రయత్నం చేయకుండా సులువుగా ఉన్న ప్రధాన రహదారిపై చెత్తను వేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు.

**-త్వరలో డంపుయార్డుకు రోడ్డు నిర్మిస్తాం..**

కె.సత్య ,ఏ ఈ,మణుగూరు మున్సి పాలిటీ.అన్నారంలోని డంపుయా ర్డుకు తెలంగాణ పట్టణ ఆర్థిక మరియు మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(టి యూ ఎఫ్ ఐ డి సి) నుండి సుమారు రూ 2 కోట్ల నిధులతో రోడ్డు నిర్మాణం చేయడం జరుగుతుంది.

# రామరాజ్యం పేరుతో బిజేపి రాక్షస పాలన



(మొదటిపేజీ తరువాయి)

మీదుగా 35నియోజకవర్గాల పరిధిలో కొనసాగి శనివారం భద్రాచ లంలో ముగిసింది. ప్రచారజాత బృంధం భద్రాచలం గోదావరి బ్రిడ్జి సమీపానికి రాగానే సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి పూల మాలలు వేశారు. అనంతరం పట్టణ పురవీధుల్లో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ సాగింది. అంబేద్కర్ విగ్రహంతో పాటు విప్లవ వీరుల విగ్రహాలకు పూల మాలలు వేసిన నాయకులు జోహార్లు అర్పించారు. ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లె నర్సింహా ఆటాపాట ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచింది. ఇందులో భాగంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జాతా ముగింపు సభలో చాడా. తక్కెళ్లపల్లి మాట్లాడారు. కేంద్రంలోని మోడి సర్కార్ కులాలు, మతాలపేరుతో దేశంలో గందరగోళ వాతావర ణాన్ని సృష్టిస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని అమలు పర్చాల్సిన పాలకులు హిందుత్వ ఎజెండాను ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్యలో కోట్లాది రూపాయలు వెచ్చించి రామమందిరాన్ని నిర్మించిన నరేంద్రమోడి ప్రభుత్వం భద్రాచలం రామా లయాన్ని విస్మరించారన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే భద్రాచలం రామాలయం నీటిలో మునిగిపోయే ప్రమాదం ఉందని నీటిపారుదల నిపుణులు చెబుతున్నారని, ఈ విషయంపై దృష్టి సారించకుండా చోద్యం చూడటం సరైంది కాదని హితవు పలికారు. అవిభక్త ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర విభజన సమయంలో ఏపిలో కలిపిన ఐదు గ్రామపంచాయితీ లను తెలంగాణలో విలీనం చేయాలని, గోదావరి కరకట్టలను పటిష్ట పరిచి వరదభారి నుండి ఈ ప్రాంత ప్రజలను రక్షించాలన్నారు. ప్రశ్నించే వారిని నిర్భందిస్తూ, వారి గొంతులను నొక్కే ప్రయత్నం పాలకులు పూనుకోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్రకార్య దర్శి వర్గ సభ్యులు కలివేన శంకర్, ఎం బాలనర్సింహా మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ ఓ పచ్చి బూటకం అని, ఎన్ కౌంటర్ల పేరుతో మావో యిస్టులను పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి హతమారుస్తున్నార న్నారు. ఈ ఎన్ కౌంటర్లపై సుప్రీం కోర్టు సుమోటోగా తీసుకుని న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కమ్యూనిజాన్ని హత్యలు, నిర్భం ధాలతో అడ్డుకోవడం ఎవరి తరం కాదని, అది అనునిత్యం ఉదయించే అరుణ వర్ణమన్నారు. మావోయిస్టులను చంపేందుకు డెడ్లైన్ పెట్టిన కేంద్రం వారితో శాంతి చర్చలకు ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. అడవుల్లో దాగున్న ఖనిజ సంపదను కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు అంటగట్టేందుకు ఆపరేషన్ కగార్ ను ఓ పావుగా వాడుకుని నరహత్యలు పూనుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. అనంతరం ఎంఎల్సి నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రానికి కమంటే ముందే ఆవిర్భవించిన సిపిఐ అంతరాలు లేని సమాజ స్థాపనే ధ్యేయంగా నాటి నుండి నేటి వరకు పోరాడుతూనే ఉందన్నారు. స్వదేశ కాంక్షను తొలుత ప్రజల్లో రగిలించింది సిపిఐ అని స్వతంత్ర సంగ్రామంలో ఎందరో యువ కిషోరాలు ప్రాణతర్పణం చేశారని చెప్పారు. ఈ వందేళ్ల ప్రస్థానంలో అనేక ఒడిదుడుకు లను ఎదుర్కొన్న సిపిఐ ప్రజాక్షేత్రంలో సబ్బండ వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం మరింత ఎరుపెక్కిన పోరాటాలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతుందని, మరో వందేళ్లయినా ఇదే స్ఫూర్తి కొనసాగుతుందన్నారు. సిపిఐ శతవ సంత ఉత్సవాల ముగింపు సందర్భంగా ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లా కేంద్రంలో డిసెంబర్ 26న ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ జరగబోతోందని, కనీవినీ ఎరుగని రీతిలో జరిగే ఈసభకు 45 దేశాల నుండి ప్రతినిధులు, దేశ విదేశాల నుండి కవులు, కళాకారులు, మేధావి వర్గ ప్రతినిధులు హాజరువుతున్నారని చెప్పారు. ఈ శతవసంత ఉత్సవ ముగింపు సభ విజయవంతానికి భారీ ఎత్తున ప్రజలను తరలించాలని, ఇందు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సాను భూతిపరులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, నలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర, ఎసి నలీం, కమటం వెంకటేశ్వరరావు, చంద్రగిరి శ్రీనివాస్, వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, కంచర్ల జమలయ్య, అడ్డగర్ల తాతాజీ, ఉప్పుశెట్టి రాహుల్, ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు వల్లె నర్సింహా, మారపాక అనీల్, కసిరెడ్డి మణికంఠా రెడ్డి, రెహమాన్, లక్ష్మీనారాయణ, జిల్లాలోని మండలాల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ పొందుతున్న జియంలకు సన్మానం

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**

కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో జియం ఇ అండ్ యం ఓసిపియస్గా పనిచేస్తూ ఈనెలలో పదవి విరమణ చేయనున్న డివియస్ సూర్యనారాయణ రాజును శనివారం ఇల్లందు ఏరియాలోని జియం కార్యాలయంలో జియం వి.కృష్ణయ్య ఇతర ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ఏరియా జియం మాట్లాడుతూ వారు సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేశారని, వారుచేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పనిచేసి అందరిమన్నలను పొందారని, వారి శేషజీవితం సుఖమయంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం రామస్వామి, ఏజియం ఐఈడి గిరిధర్రావు, ఏరియా ఇంజినీరు నరసింహ రాజు, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డీజీఎం నాగలక్ష్మి, జేకేఓసి మేనేజర్ పి.పుర్ణచందర్, చిన్నయ్య, రాందాస్, మహేశ్వర్రావు, సుధాకర్, వెంకటేశ్వ, రత్న, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించిన ఎంపీడీవో

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి మండలంలోని పలు పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల సన్నద్ధ ప్రణాళికలో భాగంగా సమావేశం నిర్వహించామని, మండల వ్యాప్తంగా ఉన్న పంచాయతీ వార్డులోని మహిళా రిజర్వేషన్లు లాటరీ ప్రకారం నిర్వహించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. సమావేశానికి హాజరైన పలు పార్టీల నాయకులు సెప్టెంబర్ లో లాటరీ పద్దతి ద్వారా తీసిన రిజర్వేషన్ ఖరారు చేయాలని తెలియజేశారు. సమావేశ నివేదిక ప్రకారం పంచాయతీ ఎన్నికల వార్డు సభ్యుల రిజర్వేషన్ ఖరారు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ మండలాధికారి షేక్ షాబ్నా, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)**



మణుగూరు జోన్లో నిర్వహించిన ఐటీడీఏ ట్రైబల్ జోన్ మీట్ లో ఐలాపురం ఆశ్రమ గిరిజన పాఠశాల విద్యార్థినులు క్రీడల్లో ప్రతిభ చాటారు. అండర్ 14 గర్ల్స్ విభాగంలో కబడ్డీ మరియు ఖో–ఖో జట్లకు మూడో స్థానం సాధించారు. అలాగే అండర్ 17 గర్ల్స్ విభాగంలో జె. శ్రీవర్షిణి లాంగ్ జంప్, రన్నింగ్ ఈవెంట్స్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి బహుమతులు అందుకున్నారు.ఈ విజయాల సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ వీర కుమారి , పిఈటీ విజయ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించారు.

# ఎస్ జి టి ఉపాధ్యాయులు విద్యార్థులకు సరైన విద్య బోధన చేయాలి

- **భద్రాచలం ఐటిడి ప్రాజెక్టు అధికారి బి, రాహుల్**

**భద్రాచలం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**



గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పనిచేయుచున్న ఎస్ జిటి ఉపాధ్యాయులు సబ్జెక్టుకు సంబంధించిన సామర్ధ్యాల అభివృద్ధి హెచ్ఎంల సమన్వయంతో గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు విద్యాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై శిక్షణ అందిస్తున్నట్లు ఈ శిక్షణను ఎస్జిటి ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు సరైన విద్యాబోధన చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.శనివారం భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలలో ఐటిడిఎ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యా సామర్థ్య అభివృద్ధి పై హెచ్ఎం లు విద్యార్థులతో సమన్వయం చేసుకొని ఏ విధంగా విద్య బోధించాలో ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి రాహుల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సామర్థ్య నిర్మాణ శిక్షణ ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక స్పృహ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడానికి ఉపాధ్యాయులు ముందుండాలని ఆయన సూచించారు.అలాగే జిపిఎస్ పాఠశాలలో చదువుతున్న గిరిజన చిన్నారుల మొదలుకొని ప్రైమరీ పాఠశాలల వరకు విద్యాభ్యాసం మెరుగు పరచడానికి ఉద్దీపకం వర్క్ బుక్ టు ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రతి ఎస్ జి టి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా జిపిఎస్ పాఠశాలల్లో చదివే గిరిజన చిన్నారులతోపాటు ప్రైమరీ పాఠశాలల్లో చదివే పిల్లలకు తప్పనిసరిగా ఉద్దీపకం వర్క్ బుక్ లోని గణితం ఇంగ్లీష్ తెలుగు పదాలు వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలని తెలియజేశారు.ముఖ్యంగా చదువులో వెనుకబడ్డ పిల్లలకు ప్రత్యేక దృష్టి సారించాలని, హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో మొత్తం 200 మంది ఉపాధ్యాయులు,10 మంది డి.ఆర్.పీలు పాల్గొన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, ఏసీఎంవో రమేష్, జి సి డి ఓ అలివేలు మంగతాయారు ఎస్జిటి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన వేదశ్రీ, సంజన

- **అభినందించిన డివైఎస్ఓ, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ**

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**



కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో కోచ్ మల్లికార్జున వద్ద శిక్షణ పొందుతున్న క్రీడాకారిణులు హైదరాబాదులో జింఖానా స్టేడియంలో ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలో సిహెచ్. వేదశ్రీ, డిస్కస్ త్రో, 400 మీటర్ పరుగు పందెంలో, బి. సంజన 4 కిలోమీటర్స్ అత్యుత్తమ ప్రతిమ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు నవంబర్ 26 నుండి డిసెంబర్ 31 వరకు హర్యానాలోని భీవానిలో జరిగే జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు వెళ్లనున్నారని కోచ్ తెలిపారు. క్రీడాకారులను, కోచ్ మల్లికార్జున్ ను జిల్లా యువజన క్రీడా కార్యాలయం అధికారి పరంధాం రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, జాతీయ కోచ్ ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, జిల్లా ఎస్ జిఎఫ్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్ క్రీడాకారిణులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించడంతోపాటు, రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పిఈటి అరుణకుమారి, కోచ్లు డి. మల్లికార్జునరావు, సుష్మా బాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా ఎస్ జిఎఫ్ ఐ అండర్ -14 వాలీ బాల్ బాల్ ఎంపికలు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

ఎస్ జి ఎఫ్ ఐ అండర్ –14 వాలీ బాల్ బాల్ సెలెక్షన్ శనివారం గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల కిన్నెరసానిలో నిర్వహించారు.ఈ వాలీబాల్ క్రీడ ఎంపికలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి 32 బాలురు 32 మంది బాలికలు క్రీడాకారులు పాల్గొన్నారు ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ఈనెల 26 నుండి 28 తేదీ వరకు పెద్ద పల్లి లో జరుగు రాష్ట్రస్థాయి అండర్ 14 బాల బాలికల టోర్నమెంటులో పాల్గొంటారు ఎస్ జి ఎఫ్ ఐ సెక్రెటరీ నరేష్, ఏటీడీఓ చంద్రమోహన్, ఐటిడిఎ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు,ఎ ఎస్ ఓ స్ వెంకటనారాయణ, ఎస్.నాగేశ్వరావు, క్రీడా పాఠశాల పీడీ యస్ .బాలసుబ్రమణ్యం, పి.రాంబాబు పిడి ఎస్.కృష్ణ, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎస్.వీరభద్రం,యం.భద్రం వెంకటేశ్వర్లు, అంజయ్య,కవిత ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు క్రీడా పాఠశాల ఇంచార్జి హెచ్ ఎం శంకర్,కోచెస్ తదిరులు పాల్గొన్నారు.

# ఎన్ సిడబ్ల్యుఏ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**



కొత్తగూడెం ఏరియాలోని ఎన్ సిడబ్ల్యుఏ ఉద్యోగులకు సింగరేణి యాజమాన్యం సోమవారం క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించారు. క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు 35మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకొగా వారి అర్హత, కేటగిరి, పదవిని బట్టి పూర్తి పారదర్శకతతో వారికి క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించి వారికి క్వార్టర్స్ ను కేటాయించటం జరిగింది. 35 దరఖాస్తులకు గాను 08 మంది వారి అర్హతకు తగిన క్వార్టర్స్ ను తీసుకోగా, 03 మంది కౌన్సిలింగ్ కి హాజరై క్వార్టర్స్ తీసుకోలేదు. 24 మంది కౌన్సిలింగ్ కు హాజరు కాలేదు.ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓలు మజ్జి మురళి, జి. సంఘమిత్ర, కొత్తగూడెం ఏరియా ఏ.ఐ.టి.యు.సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు పాల్గొన్నారు.

# సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నవరపు కనకయ్య

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

మణుగూరులో ఆదివారం, సోమవారంలలో జరగబోయే సిఐటియు 4వ జిల్లా మహాసభలు మణుగూరు మండలం కిన్నెర కళ్యాణ మండపంలో జరుగుతున్నాయని, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమాలు, కార్యచరణ రూపొందించేందుకే మహాసభలు నిర్వహిస్తున్నామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నవరపు కనకయ్య అన్నారు.శనివారం స్థానిక శ్రామిక భవనంలో సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజల సహకారంతో మహాసభలు నిర్వహించబడుతున్నాయన్నారు. అమరజీవి కూకట్ల శంకర్ నగర్ లో ఎర్ర శ్రీకాంత్ ప్రాంగణంలో మహాసభలు నిర్వహించ బడతాయని అన్నారు మణుగూరు ప్రజలు వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు చేయూత అందిస్తారని అన్నారు. ఈ మహాసభలో తీసుకొనే కర్తవ్యాలు, నిర్ణయాలను ఉద్యమాల రూపకల్పన చేస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో 1978 నుండి పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మణుగూరులో సిఐటియు అనేక పోరాటాలు నిర్వహించినదని అన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సమస్యలతో ఉన్నారని తెలిపారు రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికులను బానిసలు చేసే నాలుగు కార్మిక కోడులను అమలు చేసిందన్నారు.




**-పరిశ్రమలు స్థాపించి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి : సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి**

అపారమైన ఖనిజ సంపద ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా మహాసభలలో కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఈ మహాసభలకు సిఐటియు జాతీయ కోశాధికారి ఎం సాయిబాబు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్,రాష్ట్ర కార్యదర్శి మధు ఈ మహాసభలలో ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు 38 సిఐటియు అనుబంధ రంగాల నుండి 23 మండలాల నుండి 500 మంది ప్రతినిధులుఈ మహాసభలలో పాల్గొంటున్నారని తెలిపారు.

# అభివృద్ధికి నోచుకోని జూలూరుపాడు ఉప మార్కెట్

- మార్కెట్ ను సందర్శించిన బంజారా సంఘాల జేఏసీ భద్రాద్రి జిల్లా చైర్మన్ డా:శంకర్ నాయక్
- వసతులు లేక ఇబ్బంది పడుతున్న హమాలీ కార్మికులు
- కరెంట్,త్రాగు నీటి వసతి కల్పించాలని మార్కెట్ సెక్రటరీ వినతి
- మార్కెట్ అభివృద్ధిపై రాష్ట్ర మంత్రులను కలుస్తామన్న శంకర్ నాయక్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

జూలూరుపాడు వ్యవసాయ ఉప మార్కెట్ ను శనివారం బంజారా సంఘాల జేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్ సందర్శించారు. శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని మార్కెట్ కొరకు కేటాయించిన స్థలంలో పర్యటించారు.ఉప మార్కెట్లో పత్తిని విక్రయించేందుకు వచ్చిన రైతులతో మార్కెట్ లొ పనిచేస్తున్న హమాలీ కార్మికులతో శంకర్ నాయక్ మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.అనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని మార్కెట్ కొరకు కేటాయించిన 10ఎకరాల స్థలంలొ ఎలాంటి నిర్మాణాలు జరగకపోవడంతో నేటికీ అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు.పత్తి విక్రయించడానికి వచ్చిన రైతులు, మార్కెట్ లో పనిచేసే కార్మికులకు కనీస వసతులు లేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.మార్కెట్ లొ కరెంట్ సదుపాయం లేక రాత్రుళ్లలో కార్మికులు పనిచేసే సమయంలో విషసర్పాల కాటుకు గురవుతున్నారని,చీకటిలో భయంతొ పత్తి లోడు పనులు చేయాల్సివస్తుందని హమాలీ కార్మికులు తెలుపుతున్నారని అన్నారు.మార్కెట్ లొ పనిచేసే కార్మికులకు కనీస త్రాగునీటి సదుపాయం కల్పించడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని శంకర్ నాయక్ పేర్కొన్నారు.అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు పండించిన కొద్ది పత్తి పంటను విక్రయించడానికి మార్కెట్ కు తీసుకువస్తే మార్కెట్ లో పత్తి కొనుగోలు చేసే ట్రేడర్స్,వే బ్రిడ్జ్ నిర్వాహకుల చేతిలో రైతులు మోసపోతున్నారని శంకర్ నాయక్ తెలిపారు .ట్రాక్టర్,మినీ వ్యాన్,ఆటో ల ద్వారా పత్తిని తీసుకువచ్చిన రైతులతో ట్రేడర్స్,వారి అనుచరులు ఒక ధరకు మాట్లాడి వాహనాల నుండి సగం దిగుమతి చేసిన అనంతరం పత్తి రంగు బాగోలేదని, తేమ శాతం ఎక్కువగా ఉందనే సాకుతో నిర్ణయించిన ధరను తగ్గించి ఇస్తున్నారని,ఇదేమిటని ప్రశ్నించిన రైతులతొ వాగ్వాదానికి దిగుతున్నారని స్వయంగా రైతులే ఈ



విషయాన్ని వెల్లడించారని శంకర్ నాయక్ పేర్కొన్నారు.ట్రేడర్స్ సిండికేట్ గా ఉంటూ ధరను పెంచడం లేదని మార్కెట్ లో పత్తి కొనుగోలు జరిగే సమయంలో సంబంధిత మార్కెట్ శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని శంకర్ నాయక్ అన్నారు.ఉప మార్కెట్ కొనసాగుతున్న ప్రదేశానికి సమీపంలో వే బ్రిడ్జ్ నిర్వాహకులు కాటాలలో హెచ్చుతగ్గులను చూపిస్తున్నారని,శుక్రవారం చంద్రుగొండ మండలం రవికంపాడు గ్రామానికి చెందిన ఓ రైతు కు ఎదురైన సంద్భాన్ని గుర్తుచేసారు.వే బ్రిడ్జ్ కాటాలను తరచూ తునికలు కొలతల శాఖ అధికారులు తనిఖీ నిర్వహించాలని శంకర్ నాయక్ కోరారు.మార్కెట్ నిర్వహణ కొరకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని శంకర్ నాయక్ డిమాండ్ చేసారు.టెండర్ దక్కించుకున్న గుత్తేదారు పనులు ప్రారంభించకపోవడంపై జిల్లా కలెక్టర్ ను,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లను సంప్రదించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని అయన పేర్కొన్నారు.ప్రస్తుతం మార్కెట్ నిర్వహిస్తున్న ప్రదేశంలో కరెంటు సదుపాయం కల్పించాలని ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ భూక్య బజారు ను, జూలూరుపాడు మండల తహసీల్దార్ తూమాటి శ్రీనివాస్ తో ఫోన్ లొ శంకర్ నాయక్ సంప్రదించారు.మార్కెట్ స్థలంలో కరెంట్ సరఫరా కొరకు గ్రామసభ నిర్వహించి జూలూరుపాడు గ్రామ పంచాయితీ ప్రజలు ఆమోదం తెలుపుతున్నట్లు తీర్మాన పత్రాన్ని తమకు ఇవ్వాలని, అనంతరం కరెంటు సరఫరా చేస్తామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలొ బంజారా సంఘాల జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ వీరు నాయక్,ప్రధాన కార్యదర్శులు కాన్సిరాం,కేశవ నాయక్, కోకన్వీనర్లు మోహన్ నాయక్, హనుమంతు, మోహన్ నాయక్,చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ నుంచి జారిపడి వ్యక్తి మృతి

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**



ట్రాక్టర్ నుంచి జారీ కిందపడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం రాత్రి జరిగింది. అన్నపురెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ విజయ సింహారెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మండల పరిధిలోని కట్టుగూడెం గ్రామంలోని జాతీయ రహదారి గుండా ట్రాక్టర్ లో ప్రయాణిస్తున్న పప్పుల నాగరాజు (35) శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందాడు . శనివారం ఉదయం స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతున్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నాగరాజు మృతి కి నిందితుడైన ట్రాక్టర్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని , పూర్తి దర్యాప్తు సేకరిస్తున్నామన్నారు.





# పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

మండలంలోని గుట్ట మల్లారం గ్రామంలో రూ 20 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని స్పష్టం చేశారు. నూతన గ్రామపంచాయతీ భవనాలు గ్రామ పరిపాలన మరింత సులభతరం చేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడానికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఏ డి ఏ తాతారావు ,డి టి రామారావు, ఎంపిఓ వెంకటేశ్వర్లు,ఎం ఈ ఓ స్వర్ణజ్యోతి , ఏఓఓ లక్ష్మణరావు ప్రభుత్వ అధికారులు మండల,టౌన్ అధ్యక్షులు పిరినాకి నవీన్,శివ సైదులు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా , 14 టైర్ టిప్పర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మండలం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ నుండి ఢిల్లీ వరకు...

- డాక్టరేట్ సాధించిన పగిడేరు యువకుడు

**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)**

పగిడేరు పరిధి శాంతినగర్ గ్రామానికి చెందిన డాక్టర్ పత్తి విజయబాబు శనివారం ఢిల్లీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ ప్రాంగణంలో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మెడికల్ కెమిస్ట్రీ లో ఐ ఐ సి బి మరియు సి.ఎస్.ఐ.ఆర్ కోల్కతా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో చదువుతూ పి హెచ్ డి పట్టా పొందారు డాక్టరేట్ గా గౌరవం దక్కించుకున్నాడు.ఈ సందర్భంగా పగిడేరులో అతి నిరుపేద కుటుంబమైన పత్తి రాములు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో యువతీ యువకులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు .కుటుంబ సభ్యులను అభినందించారు. పగిడేరు నుండి ఢిల్లీ వరకు వెళ్లి డాక్టర్ పొందినందుకు సంతోషంగా ఉందని విజయ బాబు తెలిపారు.



# మహిళలు వృత్తి విధ్యా కోర్స్ లను సద్వినియోగం చేసుకోవాలి

**-జిఎం జి.వి.కిరణ్ కుమార్**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**

సింగరేణి కార్పొరేట్ ఏరియా లోని సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో శనివారం సుజాత నగర్ మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణా తరగతులను జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ముఖ్య ఉద్దేశం ఉద్యోగ కుటుంబ మహిళలు ప్రాజెక్టు ప్రభావిత, పరిసర ప్రాంత మహిళలు ఆర్థికముగా ఎదిగి ఉపాధి పొందాలన్నారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సులను నిర్వహిస్తున్నామని దీనిని సక్రమంగా ఉపయోగించుకొని, క్రమం తప్పకుండా హాజరై, కోర్సు పూర్తి చేసి మంచి శిక్షణ పొంది వృద్ధిలోకి రావాలని, ఆర్థికంగా ఎదగాలని కోరారు.ఈ వృత్తి శిక్షణ అనంతరం నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్ధులకు "ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ- హైదరాబాద్" వారిచే సర్టిఫికెట్లు కూడా అందచేయబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) కేసా నారాయణరావు, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, సేవా కొ ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవాసెక్రెటరీ మాధవీ స్వర్ణ లత, కొ ఆర్డినేటర్ పద్మావతి,శిక్షకులు ఇందుమతి, ఇతర సేవా సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో బిర్సా ముండా 150 జయంతి వేడుకలు

- బైక్ ర్యాలీ నిర్వహించిన మండల బిజెపి పార్టీ నాయకులు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

జూలూరుపాడు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆదివాసీ,గిరిజన హక్కుల ఉద్యమ నాయకుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిర్సా ముండా జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు నేనావత్ రవి నాయక్ హాజరయ్యారు. ఆయనకు జూలూరుపాడు బీజేపీ మండల అధ్యక్షుడు భూక్యా రమేష్, మండల నాయకులు ఘన స్వాగతం పలికి కొమ్ముగూడెం నుంచి నర్సాపురం వరకు భారీ బైక్ ర్యాలి నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో రవి నాయక్ మాట్లాడుతూ బిర్సా ముండా బ్రిటిష్ పాలనకు,మత మార్పిడులకు వ్యతిరేకంగా జరిపిన పోరాటాన్ని కొనియాడారు. ఆదివాసీ,గిరిజన హక్కుల కొరకు బిర్సా ముండా ఎనలేని కృషి చేసారని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గిరిజనుల అభివృద్ధి,సంక్షే



మానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను రవి నాయక్ వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరు రమేష్, సత్యనారాయణ, బాలకిషన్, రామారావు, శ్రీను, చరణ్, బాబూలాల్, రవి తదితరులు పాల్గొన్నారు.





# సోబ్బని వెంకటేశ్వర్లు మరణం బాధాకరం

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- వెంకటేశ్వర్లు పార్థివదేహానికి నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలోని కాకర్ల గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ నాయకుడు సోబ్బని వెంకటేశ్వర్లు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించారు.వెంకటేశ్వర్లు మరణించిన సమాచారం తెలిసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కాకర్ల గ్రామానికి చేరుకుని సోబ్బని వెంకటేశ్వర్లు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.వెంకటేశ్వర్లు తండ్రి సోబ్బని సూర్యం అతని కుటుంబం సిపిఐ పార్టీ కొరకు పనిచేస్తున్నారని,నిబద్ధతగల నాయకుడు వెంకటేశ్వర్లు అకాల మరణం బాధాకరమని అన్నారు.వెంకటేశ్వర్లు కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని వెంకటేశ్వర్లు భార్య పిల్లలను తల్లిదండ్రులను ధైర్యంగా ఉండాలని అధైర్య పడద్దని కూనంనేని సాంబశివరావు ఓదార్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,మండల సహాయ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా,యల్లంకి మధు,సిరపురపు వెంకటేశ్వర్లు ,గుడిమెట్ల సీతయ్య, చిమట ముత్తయ్య, బెజవాడ సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి హాస్పిటల్‌ను ఏ గ్రేడ్‌గా అప్ గ్రేడ్ చేయాలి

**-ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**

సింగరేణి సంస్థ సత్తుపల్లి హాస్పిటల్ ను ఏ గ్రేడ్ గా అప్ గ్రేడ్ చేయాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ ను శనివారం కలిసి కోరారు. సత్తుపల్లి ఉత్పత్తి ఉత్పాదకతలో ముందు



వరుసలో ఉన్నదని 1100 మంది ఉద్యోగులు, 2500 మంది కాంట్రాక్ట్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఓసి ప్రభావిత ప్రాంతాల 12 గ్రామాలు వారికి సంబంధించిన ఆరోగ్య అవసరాలు ఉన్నాయని వివరించారు. సత్తుపల్లి ఏరియాలో ఉన్న హాస్పిటల్ ను ఏ గ్రేడ్ గా అప్ గ్రేడ్ చేస్తూ హాస్పిటల్ లో మౌలికవసతులతో పాటు, ఎక్విప్మెంట్, మెడికల్ పరికరాలు, డాక్టర్లను, మెడికల్ సిబ్బందిని త్వరతిగతిన ఏర్పాటు చేయాలని ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా సీఎంఓ కి మెమోరాండం అందజేశారు.సానుకూలంగా స్పందించిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ నిచ్చారు. అలాగే సమస్యను ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారమే విధంగా చూస్తామని రజాక్ తెలియజేశారు.

# జమేదార్లకు పున:శ్చరణ శిక్షణా తరగతుల ముగింపు

**కొత్తగూడెం సింగరేణి సూర్య (మేజర్ న్యూస్)**

సింగరేణి వ్యాప్తముగా గల ఎస్ అండ్ పిసి జమేదార్లకు విడతల వారీగా నిర్వహించే పునశ్చరణ శిక్షణా తరగతులలో భాగముగా ఈనెల 17 నుండి 22 వరకు కొత్తగూడెం ఎస్ పిసి ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించిన 13 వ జమేదార్ల పున:శ్చరణ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎండి. జాకీర్ హుస్సేన్, ట్రైనింగ్ అధికారి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండి జాకీర్ హుస్సేన్ ట్రైనింగ్ అధికారి మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, జమేదార్లు ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ గా కీలకపాత్ర పోషిస్తారని, యస్, పిసి ప్రధాన విధులలో సెక్యూరిటీ సిబ్బంది అందరూ డ్రెస్, డ్యూటీ, హానర్ కోడ్ కఠినంగా పాటించేలా చూడాలని, రోజువారి సెక్యూరిటీ సిబ్బంది విధులను మానిటరింగ్ చేస్తూ సరియైన రిపోర్టు పై అధికారులకు అందజేయాలని, సెక్యూరిటీ గార్డులు అందరిలో సత్ప్రవర్తన పొందేలా చూడాలని, నీతి నిజాయితీతో, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శవంతంగా ఉండాలని తెలిపారు. జమేదారులు అందరిచే శ్రీ జ్యోతి అనాధ వృద్ధుల శరణాలయానికి నిత్యవసరాలను వితరణ గావించారు. అనంతరం ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక కాబడిన బి దేవారెడ్డి, పి. మొందయ్య, వై శ్రీనివాస్ లకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.





# మహిళా సంఘాలు ఆర్థిక అభివృద్ధి చెందటమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ
- ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించిన, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక బలం సమకూర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు వినూత్న పద్ధతిలో అన్ని రంగాలో అభివృద్ధి చెందాలని, మహిళా అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, పక్క మండలాల మహిళా సంఘాలను ఆదర్శంగా తీసుకొని కొత్త కొత్త పద్ధతిలో ప్రాజెక్టులను ఏర్పాటు చేసుకొని, ఆర్థిక అభివృద్ధి తో పాటు తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందుతాయని, మహిళలకు చీరలు ఇచ్చేటప్పుడు ఇందిరమ్మ చీరలు అని చెప్పి అధికారులు ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వం ఇచ్చిన పట్టా పాస్ పుస్తకాలు కెసిఆర్ పుస్తకాలు లాగే ప్రచారం ఎలా జరిగిందో, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న చీరలు ఇందిరమ్మ చీరలు లాగా ప్రచారం ముమ్మురంగా సాగాలన్నారు. మహిళాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం మహిళా సంఘాల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందిస్తుంటే మహిళా సంఘాల అవగాహన లోపం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారన్నారు. మహిళా సంఘాలు ఉత్సాహంగా ప్రారంభించిన ప్రాజెక్టులు నిరుత్సాహంగా మూతపడుతున్నాయన్నారు. మహిళా సమైక్య అధికారులు మహిళా సంఘాలకు సంక్షేమ రంగాల గురించి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు, ఫలాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందినప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి విద్యాచందన, జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మి, తహశీల్దార్ గంట ప్రతాప్, డిప్యూటీ తహశీల్దార్ ఈడూరి జగదీశ్వరి, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, ఎంపీఓ షేక్ షబ్నా, మహిళా మండలి సమాఖ్య ఏపిఎం నాగేశ్వరావు, సమైక్య మండలి అధ్యక్షురాలు సీత, సీసీలు రాయల జ్యోతి, ఎం చింతయ్య, మహిళ సంఘాల మహిళలు, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ శ్రీ బిర్సా ముండా 150వ జయంతి.. జిల్లా స్థాయి సభ





**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
భద్రాచలం తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎస్టీ మోర్చా అధ్యక్షులు నూనావత్ రవి నాయక్ శనివారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకుని, భగవాన్ బిర్సా ముండా జయంతి కార్యక్రమం విజయవంతం కావాలని అభిలాషించారు.భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సభను బూర్గంపాడు మండలం, సారపాక తాళ్లగొమ్మూరు లోని సత్యనారాయణ స్వామి ఫంక్షన్ హాల్‌లో ఉదయం ఘనంగా నిర్వహించారు.ఈ సభకు రవి నాయక్ , బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల బీజేపీ ఎస్టీ మోర్చా నాయకులు, కార్యకర్తలు, గిరిజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా ఆదివాసీ గౌరవం, భూమి హక్కుల కోసం చేసిన 'ఉల్గులాన్' ఉద్యమం భారత చరిత్రలో మైలురాయి. 'ధరతి అబా'గా నిలిచిన ఆయన జీవితం, త్యాగాలు దేశవ్యాప్తంగా ఆదివాసీ సమాజానికి ప్రేరణ. బిర్సా ముండా పేరుతో బీజేపీ ప్రభుత్వం అనేక గిరిజన సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు.దీనిలో భాగంగా భద్రాచలం, పినపాక ప్రాంతాల ఆదివాసీ నాయకులను ప్రత్యేకంగా సన్మానించారు.కార్యక్రమ వక్తలు బిర్సా ముండా పోరాట స్ఫూర్తి, ఆదివాసీ హక్కుల రక్షణ, భూమి సంరక్షణ ఉద్యమాల ప్రాధాన్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు రంగా కిరణ్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా, జిల్లా నాయకులు బిక్షపతి, బీజేపీ రాష్ట్ర సభ్యులు పోడియం బాలరాజు, బీజేపీ తెలంగాణ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కుంజా సంతోష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయిలాల్, రాష్ట్ర ప్రతినిధి భాస్కర్, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ విశాల్ నాయక్, ఎనుగుల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను తనిఖీ చేసిన డిఆర్డిఏ పిడి విద్యా చందన

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన సామూహిక మరుగుదొడ్ల భవనాన్ని శనివారం డిఆర్డిఏ పిడి విద్యాచందన ఆకస్మికగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ లో భాగంగా ఆలయ ప్రాంగణంలో సామూహిక మరుగుదొడ్డి సముదాయాన్ని 3 లక్షల వ్యయంతో నిర్మించామన్నారు.ఆమె వెంట జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి మండల పంచాయతీ రాజ్ అధికారి షేక్ షాబ్నా, ఉపాధి హామీ ఈసి వెంకటేశ్వరావు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# ఆదివాసి గిరిజన విద్యార్థి ఎస్‌జిఎఫ్ క్రీడలో రాష్ట్రస్థాయి ఎంపిక



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
ఉమ్మడి ఖమ్మం జిల్లా క్రీడా పోటీలకు ఆళ్లపల్లి మండలంలోని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న అడవి రామవరం గ్రామానికి చెందిన విద్యార్థి మర్కోడు ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పాయం అనిల్ ఎస్ జిఎఫ్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఈసం ముత్తయ్య, వార్డెన్ రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ఇటీవల ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్ జి ఎఫ్ క్రీడా పోటిలు అండర్ 14 వాలీబాల్ స్థాయి క్రీడా పోటీల్లో ఘన విజయం సాధించారు. అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లో క్రీడలు అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సాహం అందిస్తుందన్నారు.



## పుట్టింటి కానుకగా
# ఇందిరమ్మ చీరలు

- పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**
ఆడబిడ్డలకు పుట్టింటి కానుకగా ఇందిరమ్మ చీరలను ప్రభుత్వం ఇస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం అశోక్ నగర్ లోని కిన్నెర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల గౌరవం, వారి శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ మహత్తర సంక్షేమ పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందేలా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకూ మొదటి దశ, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి 9 వరకూ రెండో దశగా అమలు చేయాలని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, ప్రతి నియోజకవర్గానికి సబ్ కలెక్టర్ లేదా ఆర్‌డిఓ స్థాయి అధికారిని ప్రత్యేక పర్యవేక్షకులుగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం అనేది తెలంగాణ సంప్రదాయం.అందుకే ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి,డిఎల్ పిఓ సుధీర్,ఎంపిఓ వెంకటేశ్వర్లు, బండారి నరేష్ ,ఎం నాగార్జున, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత , కార్యదర్శి కే సునీత, ఎంఈఓ స్వర్ణ జ్యోతి ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య , మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్‌జీఎఫ్ స్టేట్ లెవెల్ అథ్లెటిక్స్ మీట్‌లో
# కొత్తగూడెం క్రీడాకారులు ప్రతిభ

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)** ఈ నెల హైదరాబాద్ జింఖానా స్టేడియంలో నిర్వహించిన ఎస్ జీ ఎఫ్ స్టేట్ లెవెల్ అథ్లెటిక్స్ మీట్‌లో, కొత్తగూడెం లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలను సాధించారు.తమ ప్రతిభతో ముందుకు సాగుతున్న ఈ క్రీడాకారులు ఈ నెల నవంబర్ 26 నుండి డిసెంబర్ 31 వరకు హర్యానా రాష్ట్రంలోని భీమ్ స్టేడియం, భీవాని లో జరగనున్న జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ క్రమంలో జిల్లా యువజన క్రీడా కార్యాలయం అధికారి పరంధాం రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, జాతీయ కోచ్ ద్రోణా చార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, జిల్లా ఎస్ జీ ఎఫ్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్ క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో కూడా పతకాలు సాధించి జిల్లా గర్వాన్ని పెంచాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పీఈటీ అరుణకుమారి, కోచ్ లు డి. మల్లికార్జున రావు, సుష్మా బాయి పాల్గొన్నారు.

## జమేదార్లకు పున:శ్చరణ
# శిక్షణా తరగతుల ముగింపు

**కొత్తగూడెం సింగరేణి సూర్య (మేజర్ న్యూస్)** సింగరేణి వ్యాప్తముగా గల ఎస్ అండ్ పిసి జమేదార్లకు విడతల వారీగా నిర్వహించే పునశ్చరణ శిక్షణా తరగతులలో భాగముగా ఈనెల 17 నుండి 22 వరకు కొత్తగూడెం ఎస్ పిసి ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించిన 13 వ



జమేదార్ల పున:శ్చరణ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎండి. జాకీర్ హుస్సేన్, ట్రైనింగ్ అధికారి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండి జాకీర్ హుస్సేన్ ట్రైనింగ్ అధికారి మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, జమేదార్లు ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ గా కీలకపాత్ర పోషిస్తారని, యస్, పిసి ప్రధాన విధులలో సెక్యూరిటీ సిబ్బంది అందరూ డ్రెస్, డ్యూటీ, హానర్ కోడ్ కఠినంగా పాటించేలా చూడాలని, రోజువారి సెక్యూరిటీ సిబ్బంది విధులను మానిటరింగ్ చేస్తూ సరియైన రిపోర్ట్లు పై అధికారులకు అందజేయాలని, సెక్యూరిటీ గార్డులు అందరిలో సత్ప్రవర్తన పొందేలా చూడాలని, నీతి నిజాయితీతో, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శవంతంగా ఉండాలని తెలిపారు. జమేదారులు అందరిచే శ్రీ జ్యోతి అనాధ వృద్ధుల శరణాలయానికి నిత్యవసరాలను వితరణ గావించారు. అనంతరం ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక కాబడిన బి దేవారెడ్డి, పి. మొండయ్య, వై శ్రీనివాస్ లకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# గెజిట్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి

- **కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలి !**
- **టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొనెల రమేష్**



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)** కార్మిక వర్గం పట్ల మోడీ ప్రభుత్వ నిరంకుశ చర్యలను భారత కార్మిక వర్గమంతా తిప్పి కొట్టాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ఆఫ్ ఇండియా (టియుసిఐ) పాల్వంచ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శనివారం పాల్వంచలో బస్టాండ్ సెంటర్లో,కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ ను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా టి యూ సి ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా గెజిట్ చేసిన లేబర్ కోడ్ గెజిట్ పత్రాలను, దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలుపడం జరిగిందన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను అమలుల్లోకి తెస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని,కార్మికవర్గ ఐక్యంగా దేశ వ్యాప్తంగా బందులు సార్వత్రిక సమ్మెలను నిరసన ఆందోళనలను ఖాతరు చేయకుండా బీహార్ అసెంబ్లీ గెలుపు ధీమాతో అమలుకు పూనుకోవడం సిగ్గుచేటని అన్నారు. కార్మిక చట్టాలకు వలస పాలన వాసనలు ఉన్నాయని వాటిని ఆధునికరించి అమలు చేసేందుకే నాలుగు లేబర్ కోడ్లు తెస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం చెబుతున్నదంతా పచ్చి అబద్ధం అని, వలస పాలనకు మించి బానిసత్వాన్ని కార్మిక వర్గం మీద రుద్దేందుకు కార్పొరేట్లకు కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసేందుకు నాలుగు లేబర్ కోడ్లలో అనేకమైన కార్మిక వ్యతిరేక మార్పులను చొప్పించారు అని అన్నారు.కారుచౌకగా కార్మికుల శ్రమతో కార్పొరేట్ కంపెనీలకు, వాటి యాజమాన్యాలకు దేశ సంపదను దోచిపెడుతున్నార న్నారు.అందుకే ఈ లేబర్ కోడ్లను కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తూ 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ. మోడీ ప్రభుత్వం నిరంకుశంగా గెజిట్ చేసిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేయడం జరిగిందని, అట్లనే భారత కార్మిక వర్గమంతా ఐక్యంగా మోడీ ప్రభుత్వ చర్యలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యూ సి ఐ పాల్వంచ ఏరియా కమిటీ అధ్యక్షులు వేల్పుల రమేష్, కుంజా భాస్కర్, సాయిబాబు, వెంకటేశ్వర్లు శ్రీరాములు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఫిర్యాదుల స్వీకరణకు త్వరలో వాట్సాప్ నెంబరు

- **కార్పోరేట్ వైద్యంలో జాప్యం లేకుండా చర్యలు**
- **డయల్ యువర్ సీఎండీ కార్యక్రమంలో సి అండ్ ఎండీ ఎన్.బలరామ్**
- **పలు సమస్యలపై సత్వర పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)** సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సమస్యలపై, సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుపై కార్మికుల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ శనివారం ప్రారంభించిన డయల్ యువర్ సీఎండీ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. సింగరేణిలోని దాదాపు అన్ని ఏరియాల నుంచి 40 మంది కార్మికులు ఛైర్మన్కు ఫోన్ చేసి వివిధ అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల ఫిర్యాదుల స్వీకరణకు, పరిష్కారానికి వీలుగా త్వరలో ఒక వాట్సాప్ నెంబరును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కార్మికులకు ఎదురయ్యే ఇబ్బందులను తెలియజేయడానికి, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లిన సమయంలో అనుమతుల జారీ వేగంగా జరిగేలా, వైద్య సేవల విషయంలో జాప్యం లేకుండా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్లో కార్పోరేట్ ఆసుపత్రిని ఏర్పాటు చేయబోతున్నామని, దీని ద్వారా సింగరేణి ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందించబోతున్నట్లు తెలిపారు. అలాగే రామగుండం ఏరియాలో క్యాథ్ ల్యాబ్ ను ఏర్పాటు చేసి స్థానికంగా కార్పోరేట్ వైద్య సేవలను అందించనున్నట్లు, త్వరలోనే దీన్ని ప్రారంభించనున్నట్లు వివరించారు. భూ గర్భ గనుల్లో ఉత్పత్తి పెంపుదలకు తీసుకోవాల్సిన చర్యలపై పలువురు ఉద్యోగులు ఇచ్చిన సూచనలు బాగున్నాయని, వీటిపై సత్వరం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫోన్లో ఆదేశాలు జారీ చేశారు. ఈపీ–ఫిట్టర్లకు పదోన్నతుల అంశంపైన సంబంధిత అధికారులతో చర్చిస్తామని చెప్పారు. ఉద్యోగుల క్వార్టర్లలో సౌకర్యాల పెంపుదలకు సివిల్ విభాగానికి ఆదేశాలు ఇచ్చారు. మెడికల్



బోర్డును ఈ నెలలో నిర్వహిస్తామని ప్రకటించారు. గైర్హాజరీలు చేసే ఉద్యోగులకు తోటి ఉద్యోగులుగా కౌన్సిలింగ్ ఇవ్వాలని తనకు ఫోన్ చేసిన కార్మికులకు సీఎండీ సూచించారు. సీఎండీతో మాట్లాడే అవకాశాన్ని కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం ఉంటుందని తొలుత చెప్పినప్పటికీ కార్మికుల నుంచి అనూహ్య స్పందన లభించడంతో కార్యక్రమాన్ని 6 గంటల వరకు కొనసాగించడం జరిగింది. కార్యక్రమంలో జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన జనాభా దామాషా ప్రతిపాదికన రిజర్వేషన్లు అమలు చేయాలి

- **ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, చైర్మన్.జి.ఎల్.ఎస్.జేఏసీ**



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)** భద్రాద్రి జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో భట్టు జుంకీలాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గిరిజన లంబాడి సంఘాల జాక్ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, చైర్మన్ జి.ఎల్.ఎస్.జేఏసీ మాట్లాడుతూభద్రాద్రి జిల్లాలో 80 శాతం గిరిజన జనాభా ఉంటె జీవో 33 ప్రకారం 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని, జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు 80 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. మన దేశంలో రాజ్యాంగం అమలు కాకముందు నుండి లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడి ఉన్నారనీ, స్వాతంత్ర్యం అనంతరం కూడా షెడ్యూల్ తెగలుగానే గుర్తించబడి ఉన్నారు. తెలంగాణలో లంబాడీలు ఎస్టీ జాబితాలో చేర్చబడలేదని చెర్చ బద్దారని గుర్తు చేశారు.ఏజెన్సీ గిరిజనులకు ప్రాణవాయువైన జీవో నెంబర్.3 స్థానంలో కొత్త జీవను తీసుకువచ్చి ఏజెన్సీలో 100% ఉద్యోగాలు గిరిజనులతోనే భర్తీ చేయాలనీ పేర్కొన్నారు. అనంతరం పూర్తిస్థాయి జాక్ కమిటీని ప్రకటించడం జరిగింది. గౌరవ అధ్యక్షులు బోడా లాలు నాయక్, సెక్రటరీ జనరల్ న్యాయవాది బానోత్ రమేష్ నాయక్, వైస్ చైర్మన్ లు లావుడియా ప్రసాద్ నాయక్,గూగులోత్ రాజేష్,, లాకావత్ వెంకటేశ్వర్లు, గుగులోతు శ్రీనివాస్ నాయక్, భూక్య వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులు హలవత్ రామారావు,గుగులోత్ దేవీలాల్, మూడ్ బాలాజీ,నాయక్, ధరావత్ సురేష్ నాయక్,బర్మావత్ హరి నాయక్ ,లావూరి శ్రీనివాస్ నాయక్, మాళోత్ శివ నాయక్, బానోత్ దుర్గా ప్రసాద్ నాయక్ ,నూనావత్ రాంబాబు నాయక్, పాడియా నాగేశ్వరరావు ,అధికార ప్రతినిధులు బట్టు జుంకీలాల్ నాయక్, వాంకుడోత్ తహతీ రామ్ నాయక్, రవి రాథోడ్,కోశాధికారి మంగీలాల్ నాయక్ భూక్య ,సంయుక్త కోశాధికారి: తేజావత్ రవి నాయక్, లీగల్ అడ్వైజర్లు ధరావత్ రాధాకృష్ణ, లావుడియా రమేష్ నాయక్సం యుక్త కార్యదర్శులు భూక్య శీను, గూగులోత్ మోహన్ నాయక్, బానోత్ శ్రీనివాస్,బానోత్ సేవ్య, బానోత్ కిషన్, మలోత్ బాలు, వాంకుడోత్ రమేష్ బాబు, లావుడియా వెంకటేశ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇస్లావత్ వీరన్న , జర్పల లచ్చు నాయక్,బాదావత్ శ్రీనివాస్, లావుడియా పూర్ణ నాయక్, బానోత్ సక్రూ బానోత్ రాజ్ కుమార్, జాటోత్ రాంసింగ్, అజ్మీర సురేష్, భూక్యా లాలూ,ప్రచార కార్యదర్శులు బానోత్ పూర్ణ నాయక్, ధరావత్ నాగరాజు, బానోత్ నాగరాజు,బానోత్ నరేష్,ఈసీ మెంబర్ లు గా ఇస్లావత్ రంగా, గుగులోతు సీవర్ణ, ధనరాజ్ తదితర జాక్ నాయకులు జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ చేతుల మీదుగా నియామక పత్రాలు తీసుకున్నారు.జాక్ నియమ నిబంధనలకు లోబడి జాతి ఔన్నత్యం కోసం పాటు పడతామని చెప్పారు.